

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

దళితుడైన కారణంగా ప్రజలెన్నుకున్న జెడ్పీటీసీ సభ్యునికి కుర్చీలో కూర్చునే హక్కు లేదనటం వైసీపీ అనాగరిక సంస్కృతికి, కుల అహంకారానికి నిదర్శనం. శీనయ్య కుర్చీపై మూత్రం పోయించిన వైసీపీ నేతలు దుశ్చర్యను ఖండిస్తున్నా.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## తూచ్.. అంతా ఒట్టిదే!

- మూడు రాజధానుల గుట్టువిప్పిన మంత్రి బుగ్గన
- మౌనం దాల్చిన స్వయం ప్రకటిత మేధావులు
- రెండేళ్ల క్రితమే హెచ్చరించిన పాత్రికేయుడు కందుల రమేష్
- పెట్టుబడుల సదస్సులో పరువుకోసం అధికార పార్టీ తంటాలు

వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల మంత్రం జపిస్తున్న వైసీపీ అసలురంగు బయటపడింది. మూడు రాజధానుల పేరుతో అధికార పార్టీ సాగిస్తున్న తంతుని రాష్ట్రమంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి బట్టబయలు చేశారు. 'మూడు రాజధానులు అన్నది తప్పుగా అన్వయించుకున్నారు. వాస్తవానికి విశాఖ ఒక్కటే రాజధాని' అని రాష్ట్రమంత్రి కుండబద్దలు కొట్టారు. మంత్రి బుగ్గన యాదృచ్ఛికంగా తన మనసులో మాట బయటపెట్టారా? లేక వ్యూహాత్మకంగానే ప్రకటించారా అనే విషయాన్ని పక్కనబెడితే, అధికార పార్టీ నైజం వెల్లడయింది. విశాఖపట్టణంలో మార్చి మొదటివారంలో పారిశ్రామికవేత్తల సదస్సు జరుగనున్నది. ఆ సదస్సులో పెట్టుబడిదారుల ప్రశ్నల నుంచి ఆత్మరక్షణ కోసమే అధికార పార్టీ వ్యూహాత్మకంగానే ఈ రకమైన వాదనను ముందుకు తీసుకు వచ్చిందని భావించవచ్చు. ఏదిఏమైనా రాజధాని వికేంద్రీకరణ ద్వారా మూడు

1లో

## కల్తీమద్యం, సారాయిపై ఉద్యమించాలి

- మహిళలకు లోకేష్ పిలుపు





కల్తీమద్యం, సారాయిపై మహిళలు పెద్దఎత్తున ఉద్యమించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు సారా బట్టీలను ధ్వంసం చేశాం. మహిళలకు టిడిపి అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటిని నిషేధిస్తామని ప్రకటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సత్యవేడు నియోజకవర్గం వెంకటరెడ్డి కండ్రికలో బుధవారం లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలనుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు ను సిఎం చేసుకుంటేనే భవిష్యత్ బాగుంటుందన్నారు.'ఏపీకి 'జగరోనా' అనే వైరస్ పట్టింది. చంద్రన్నఅనే వ్యాక్సిన్ పడితేనే రాష్ట్రం బాగుపడుతుంది. జగరోనా వైరస కరోనా వైరస్ కంటే చాలా ప్రమాదం. మరోసారి జగన్ సీఎం అయితే రాష్ట్రం

1లో

# ప్రజాపోరాటంలో ఇంటికొకరు పాల్గొనాలి

- చంద్రబాబు పిలుపు



- పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు
- పిచ్చోడి చేతిలో రాయిలా జగన్‌కు అధికారం
- నిర్వాసితుల పరిహారం అక్రమాలపై విచారణ జరిపిస్తాం
- 'తూర్పు'న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు

ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసమే తాను పోరాటం జరుపుతున్నానని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇంటికొకరు వంతున బయటకు వచ్చి తాను జరిపే పోరాటంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితులు తమకు పరిహారం అందలేదని, న్యాయం చేయాల్సిందిగా కోరుతూ చంద్రబాబు కు వినతిపత్రం అందజేశారు. వారినుద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ "పోలవరం అనేది రాష్ట్రానికి వరం. 78 సార్లు పోలవరంపై సమీక్ష చేశాను. పనులు పరుగులు పెట్టించి 72 శాతం పోలవరం పూర్తి చేశాను. పోలవరం పూర్తి అయితే గోదావరి జిల్లాలలో మూడు పంటలకు నీళ్లు ఇవ్వొచ్చు. తెలుగుదేశం ప్రభుత్వం పోవడంతో పోలవరం గోదావరిలో కలిసిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే డబ్బులకు కక్కుర్తి పడి సీఎం జగన్ కాంట్రాక్టర్ ను మార్చేశాడన్నారు.

గోదావరి వరదలు వచ్చిన సమయంలో ప్రాజెక్ట్ వద్ద 16 నెలలు కాంట్రాక్టర్, అధికారులు ఎవ్వరూ లేరని చెప్పారు. వరదల కారణంగా పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయింది. పోలవరంలో ఏజెన్సీలను మార్చవద్దు అని కేంద్రం చెప్పింది, పిపిఎ చాలా స్పష్టంగా రాష్ట్రానికి సూచనలు

1లో




## 'చంద్రన్న'కు తూర్పున బ్రహ్మరథం

**మంగళహారతులతో మహిళల స్వాగతం - భారీ వాహన శ్రేణితో తోడ్కొనివెళ్లిన యువత**

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనకు వెళ్ళిన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు రాజమండ్రి విమానాశ్రయం వద్ద బుధవారం ఘనా స్వాగతం లభించింది. జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చంద్రబాబుకు స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు ఇచ్చారు. రాజమండ్రి విమానాశ్రయం నుంచి జగ్గంపేట వరకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. భారీ వాహన శ్రేణితో యువకులు చంద్రబాబును తోడ్కొని వెళ్లారు. దారిపొడవునా ప్రతిచోటా



చంద్రబాబుపై పూలవర్షం కురిపించారు. పలు ప్రాంతాలలో మహిళలను ఉద్దేశించి చంద్రబాబు

1లో

చైతన్యరథం

# ప్రజాపోరాటంలో ఇంటికొకరు పాల్గొనాలి

(మొదటిపేజి తరువాయి)

చేసింది. అయినా ఈ ప్రభుత్వం వినలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసిన దరిద్రులు వీళ్ళు. చాలా బాధ అవేదన కలుగుతుందన్నారు. నిర్వాసితుల కోసం భూ సేకరణలో ఎకరానికి రూ. 19 లక్షలు ఇస్తాను అని ప్రతిపక్ష నేతగా జగన్ చెప్పారు. ఇచ్చాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు. గతంలో పరిహారం ఇచ్చిన భూములు మళ్ళీ ఎకరానికి రూ.5 లక్షలు,ఆర్ అండ్ ఆర్ కు 10 లక్షలు, ఇస్తాను అని ఇవ్వలేదని చెప్పారు. నిర్వాసితుల కాలనీల్లో కనీసం వసతులు కల్పించలేదని విమర్శించారు.

సిఎం ఒక సైకో అయితే. మంత్రులు కూడా అలాగే తయారయ్యారని చంద్రబాబు ఆరోపించారు. 41.5 మీటర్ల కే పోలవరాన్ని పరిమితం చేస్తాం అని జగన్ అంటున్నాడు. అంటే ధవళేశ్వరం బ్యారేజ్ లా పోలవరం బ్యారేజ్ కడతాడా?

అని ప్రశ్నించారు. పైగా ఇప్పుడు మళ్ళీ పోలవరంపై రీ సర్వే చేస్తాను అంటున్నాడన్నారు. జగన్ చిన్న మొదడు చితికి పోయింది. పిచ్చోడి చేతిలో రాయిలా జగన్ చేతిలో అధికారం వుందని ఆవేదన వ్యక్తం చేశారు. నా బాధ నిర్వాసితుల కోసం. పోలవరం ప్రాజెక్టు కోసం. మళ్ళీ నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను అని చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరంలో త్యాగాలు చేసిన ప్రజలకు న్యాయం చెయ్యాల్సిన అవసరం వుందన్నారు.

**ముంపు ప్రాంతాలకు ప్రత్యేక జిల్లా**

ముంపు ప్రాంతాల వారికి ప్రత్యేక జిల్లా చేసి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇటీవల వరదలకు ముంపు గ్రామాల్లో ప్రభుత్వం కనీసం బాధితులకు భోజనం కూడా పెట్టలేదని విమర్శించారు. పోలవరంలో దొంగ పట్టాలు పెట్టి పరిహారం కొట్టేసే ప్రయత్నం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత అన్నిటిపై విచారణ జరుపుతామని వెల్లడించారు.

**గృహసారధులకు సహకరించవద్దు**

గృహ సారధులు పేరుతో వైసిపి వాళ్లు ఇంటింటికి వస్తున్నారు. జగన్ కే ఓటు వేస్తామని ఒట్టు వెయ్యాలట. మళ్లీ జగన్ కే ఓటేసి ఇంట్లో ఉన్న ఫ్యానుకు ఉరేసుకోవాలా? అని చంద్రబాబు విమర్శించారు. ఎవరైనా జగన్ స్టిక్కర్ లు ఇంటికి అంటిస్తే అంగీకరించకండి. గృహ సారధులు ఇంటికి వస్తే సహకరించకండి. మీకు ఏమీ కాదు. నేను అండగా ఉంటా. అని భరోసా ఇచ్చారు. గోకవరంలో డిగ్రీ కాలేజ్ కావాలి అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరవాత కాలేజ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు గమనించాలి. మీకు ఇచ్చేది 10. రూపాయలు. దోచేది రూ. 50 రూపాయలు. ప్రజలపై 48 రకాల పన్నులు వేసిన ఘనుడు ఈ ముఖ్యమంత్రి. అని చంద్రబాబు విమర్శించారు. జగన్ పని అయిపోయింది. ఓడిపోతున్నాడు.

గాలికి వచ్చిన పార్టీ గాలికే పోతుంది అని వెల్లడించారు. జగన్ సిగ్గులేకుండా కడపలో స్టీల్ ప్లాంట్ కు రెండోసారి భూమిపూజ చేశాడన్నారు. ఎన్నికలకు నేను సిద్ధం. 5 కోట్ల మంది ప్రజలు సిద్ధం. సైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం. అని చంద్రబాబు పిలుపునిచ్చారు.



## 'చంద్రన్న'కు తూర్పున బ్రహ్మరధం

(మొదటిపేజి తరువాయి)

ప్రసంగించారు. మహిళల అభ్యున్నతికోసం పాటుపడిన పార్టీ టిడిపి అని చెప్పారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించటంతో పాటు, విద్యారంగంలో 33 శాతం రిజర్వేషన్ లు కల్పించినట్టు తెలిపారు. ఎన్టీఆర్ మహిళలకోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. డ్వాక్రా సంఘాలను ప్రోత్సహించటం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషిచేసినట్టు తెలిపారు. టిడిపి హాయాంలో చేపట్టిన చర్యల ఫలితంగా నేడు పురుషులకంటే ఎన్నో రంగాలలో మహిళలు ముందున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం 45 రకాల పన్నులతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నదన్నారు. చెత్తపైన సైతం పన్ను వేసిన చెత్తప్రభుత్వం అని చంద్రబాబు విమర్శించారు. జగన్ ఒక రంగుల పిచ్చోడు. ప్రతి దానికీ జగన్ తన పార్టీ రంగులు వేసుకుంటాడు. మనం మౌనంగా ఉంటే మీ మోహాలకు రంగులు వేస్తాడు అని చెప్పారు. మీ భూములు సర్వే చేసి. జగన్ తన బొమ్మలు వేసుకుంటున్నాదన్నారు. జగన్ ఇప్పుడు ప్రజల ఇళ్లపై నువ్వే మా నమ్మకం అని కొత్తగా స్టిక్కర్ లు వేస్తాడట. నువ్వే మా నమ్మకం కాదు..నువ్వే మా దరిద్రం అని ప్రజలు అంటున్నారు. అని ఎద్దేవా చేశారు. వైసిపి పని అయిపోయింది. ఇక గెలిచే అవకాశం లేదు. జగన్‌ను ఇంటికి పంపుదాం అని పిలుపునిచ్చారు.



# కల్తీమద్యం, సారాయిపై ఉద్యమించాలి

(మొదటిపేజి తరువాయి)

దివాలా తీయాల్సిందే." అని ధ్వజమెత్తారు. మీ తరపున పోరాడుతున్నానని ప్రభుత్వం నా గొంతు నొక్కుతోంది. కనీసం మీ కష్టాలు తెలుసుకునేందుకు కూడా మైకు ఇవ్వడం లేదని చెప్పారు. మంత్రి రోజా మహిళల్ని అడ్డగోలుగా అవమానిస్తున్నారన్నారు. తెలుగింటి ఆడపడుచులు రోజాకు సారె తీసుకెళ్తే రోజా వాళ్లను జైలుకు పంపారని విమర్శించారు. అడ్డగోలుగా వ్యవహరించిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టనని హెచ్చరించారు. తూర్పుగోదావరిలో టీడీపీ మహిళలు కల్తీ సారాపై పోరాడితే వారిపైనే పోలీసులు కేసులు పెట్టారు. ప్రభుత్వాలు ఎప్పటికీ శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడు పేదవాళ్లకు అమలయ్యే పథకాలు నిలుపుదల చేయకూడదన్నారు. చంద్రన్న బీమాను కూడా వైసీపీ ప్రభుత్వం నిలిపేసిందని చెప్పారు. ఈ పథకం అమలైన అనేక కుటుంబాలు అప్పుల ఊబినుండి బయటపడి ప్రశాంతంగా బతికాయన్నారు.

2014లో ఒక ఇంట్లో ఎంత మంది అర్హులుంటే అంతమందికి పెన్షన్ ఇవ్వాలనే నిర్ణయాన్ని చంద్రబాబు చేశారని లోకేష్ చెప్పారు. జగన్ సీఎం అయ్యాక పెన్షన్లు ఎలా నిలిపేయాలో ఆలోచిస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో ఇప్పటికే 6లక్షల పెన్షన్లు నిలిపివేసినట్టు తెలిపారు. చంద్రబాబు సీఎం అయ్యాక జగన్ రద్దు చేసిన పెన్షన్లన్నీ పునరుద్ధరించటం తో పాటు అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామని ప్రకటించారు. టీడీపీ హయాంలో అమలైన విధానాలన్నీ పునరుద్ధరిస్తామని వెల్లడించారు. చంద్రబాబు పాలనలో పెన్షన్ రూ.1800పెంచితే. జగన్ రెడ్డి 4ఏళ్లలో రూ.750మాత్రమే పెంచారని చెప్పారు.

**నిత్యవసర ధరల తగ్గింపుకు ప్రణాళిక**

దేశంలో ఎక్కడా లేని విధంగా నిత్యావసరాల ధరలు ఏపీలోనే ఉన్నాయని లోకేష్ విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే నిత్యవసరాల ధరల తగ్గింపుకు ఒక ప్రణాళిక రూపొందిస్తామని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రం నిత్యావసరాల ధరలు తగ్గించడానికి బడ్జెట్ లో రూ.2వేల కోట్లు కేటాయించారని చెప్పారు. అదేవిధంగా పెట్రోలు, డీజిలు ధరలు తగ్గిస్తామని తెలిపారు. సిఎం కార్యక్రమాలకు కూడా డ్వాక్రా మహిళల డబ్బులను వైసీపీ నాయకులు లాక్కుంటున్నారని ఆరోపించారు. టీడీపీ ఏనాడూ డ్వాక్రా మహిళలను ఇబ్బందిపెట్టింది లేదన్నారు. జగన్ సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీల సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశాడని విమర్శించారు. విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి కూడా జగన్ ప్రభుత్వం పేదవాడి జేబులు ఖాళీ చేస్తున్నదన్నారు. ఏపీలో దిశచట్టం లేదు, కానీ ఏదేదో చేస్తున్నట్లు జగన్ మహిళల్ని మోసం చేస్తున్నాడని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ మహిళలకు 45ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మహిళల సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# తూచ్.. అంతా ఒట్టిదే!

(మొదటిపేజి తరువాయి)

ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం చేస్తున్న మోసం బహిర్గతం అయింది. ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేయగానే కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు, ప్రభుత్వానికి వత్తాసు పలికే కుహనా నాయకులు, ఒకవర్గం మీడియా చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఇప్పుడు వారంతా దీనికి ఏం సమాధానం చెబుతారు? కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయటం ద్వారా ఆ ప్రాంతానికి న్యాయం చేస్తున్నారని ఊదరగొట్టిన, ఆ ప్రాంతానికి చెందిన కొంతమంది మేధావులు ఇప్పుడు మౌనముద్ర దాల్చటం దేనికి సంకేతం? దీన్ని బట్టీ ఆయా నాయకులకు వారి ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమం కంటే అమరావతిపై ద్వేషమే ప్రధానమని అవగతమవుతోంది. వారిలో ఎక్కువమంది అధికారపార్టీ భజనపరులేనన్న విషయం వెల్లడయింది. వాస్తవానికి ప్రముఖ పాత్రికేయులు, విశ్లేషకులు కందుల రమేష్ రెండేళ్ల క్రితమే ఈ విషయంపై హెచ్చరిక చేశారు. ఒక ప్రముఖ దినపత్రికలో అందుకు సంబంధించి విశ్లేషణాత్మక వ్యాసం రాశారు. 'అమరావతి వివాదాలు – వాస్తవాలు' అనే పుస్తకంలోనూ కందుల రమేష్ ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. రమేష్ వంటి మేధావుల ఆందోళన ఇప్పుడు నిజమయింది.

మూడు రాజధానులు బిల్లును శాసనసభలో ఆమోదించటం, తర్వాత మండలిలో భంగపాటుకు గురవటం, తర్వాత మరోసారి దానిని ప్రవేశపెట్టడం, ఉపసంహరించుకోవటం, న్యాయస్థానాలలో సవాలు చేయటం, మళ్ళీ అక్కడా వెనక్కి తీసుకోవటం, పార్లమెంట్ లో ప్రయివేటు బిల్లు పెట్టడం, వంటి సంఘటనలు అన్నీ అధికారపార్టీ ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రహసనమేనని భావించాల్సి వస్తుంది. విభజన చట్టం ప్రకారం అమరావతి రాజధానిగా చట్టబద్ధంగానే టిడిపి ప్రభుతా హయాంలో నోటిఫికేష జారీ చేసినట్టు కేంద్రప్రభుత్వం ఇప్పటికే పార్లమెంట్ సాక్షిగా ప్రకటించటంతో పాటు, ఆ మేరకు సుప్రీం కోర్టులో అఫిడవిట్ సైతం దాఖలు చేసింది. మరోవైపు అమరావతి విషయంలో హై కోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ పై మరికొద్ది రోజుల్లో సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభం కానున్నది. ఈ పరిణామాల నేపధ్యంలో మూడు రాజధానులు కాదు. విశాఖ ఒక్కటే అనే రీతిలో మంత్రి చేసిన ప్రకటన అధికారపార్టీ ఆంతర్యాన్ని బహిర్గతం చేసింది. రాష్ట్రప్రభుత్వం విశాఖను పాలనా రాజధానిగా చేయనున్నట్టు ప్రకటించిన నాటినుంచి అక్కడ దోపిడీ యధేచ్ఛగా సాగుతున్నది. రాజధాని పేరుతో సాగుతున్న అవినీతికి అంతేలేకుండా పోయింది. అధికార పార్టీ కి చెందిన కొంతమంది నాయకుల బరితెగింపు, వేధింపులు పలువురు పారిశ్రామికవేత్తలకు ఆశనిపాతంగా మారింది. దీంతో వారు తట్టా, బుట్టా సర్ధుకొని పక్కరాష్ట్రాలకు తరలివెళ్లారు.

అభివృద్ధి వికేంద్రీకరణకు ఆదిలోనే విఘాతం ఏర్పడింది. విశాఖలో రాజధాని ఏర్పాటు ద్వారా అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకం ఎంతో ముందుచూపుతో వ్యవహరించే పారిశ్రామిక వేత్తలకే కలగలేదు. ఈ నేపధ్యంలో మార్చి నెల మొదటి వారంలో జరుగనున్న పెట్టుబడిదారుల సదస్సులో పరువు నిలుపుకునేందుకు అధికార పార్టీ నానతంటాలు పడుతోంది.

మూడురాజధానులు, అభివృద్ధి వికేంద్రీకరణ అంశాల ఆధారంగా వచ్చే ఎన్నికలలో ప్రజలముందుకు వెళ్లాలని ఆరాటపడుతున్న వైసీపీ నాయకులకు ఆ అస్త్రం సైతం నిర్వీర్యం అయిపోయింది. ఇప్పుడేవిధమైన కొత్త నాటకానికి తెరలేపుతారో వేచిచూడాలి.

చైతన్యరథం

# ఆప్యాయంగా పలకరిస్తూ.. నేనున్నానని భరోసా ఇస్తూ...!

## విజయవంతంగా సాగుతున్న లోకేష్ పాదయాత్ర





యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా ముందుకు సాగుతోంది. 20వరోజు పాదయాత్ర పిచ్చాటూరు మండలం కీలపూడి విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. పాదయాత్రకు బయలుదేరే ముందు ఎస్సీ సామాజికవర్గీయులతో యువనేత సమావేశమయ్యారు. పిచ్చాటూరులో ఆర్టీసి బస్సు ఎక్కిన లోకేష్ ప్రయాణీకులను అడిగి చార్జీలపై ఆరా తీశారు. టిడిపి ప్రభుత్వం లో ఆర్టీసి ఛార్జీలు ...వైసిపి పాలనలో ఆర్టీసి ఛార్జీల మధ్య వ్యత్యాసాన్ని ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. గత 3.8 ఏళ్లలో ఛార్జీలు విపరీతంగా పెంచి భారం మోపారని ప్రయాణీకులు తెలిపారు. వైసిపి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వారు ప్రయాణించే ఆర్టీసి ఛార్జీలను మూడు సార్లు పెంచిందని వాపోయారు. ప్రభుత్వం లో విలీనం చేసిన తరువాత సిబ్బంది పడుతున్న ఇబ్బందులు గురించి కండక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. వెంకటరెడ్డి కండ్రిగలో ఆర్ముగంరెడ్డిఅభిమాని యువనేతకు గొర్రెపిల్లను బహుకరించారు. భోజన విరామానంతరం వెంకటరెడ్డి కండ్రిగలో మహిళలతో ముఖాముఖి సమావేశమయ్యారు.



గొల్లకండ్రిగలో యువనేతకు నీరాజనాలు పడుతూ స్థానికులు మేళతాళాలతో స్వాగతం పలికారు. మిద్దికండ్రిగలో గ్రామస్తులు లోకేష్ పై పూలవర్షం కురిపించారు. యువనేతను చూసి ఆనందంతో కేరింతలు కొడుతూ నినాదాలు చేశారు. రాయపేడులో విడిది కేంద్రానికి చేరుకునే సమయంలో స్థానికులు బాణసంచా కాలుస్తూ యువనేతను తమ గ్రామంలోకి ఆహ్వానించారు.

**లోకేష్ ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**

**ఆర్టీవో, పోలీసులు వేధింపులు తట్టుకోలేకపోతున్నాం!**

**- లారీ డ్రైవర్, సి. శ్రీరాములు**

నేను నేషనల్ పర్మిట్ ఉన్న లారీలు తోలుతా. కానీ ఆర్టీవో, పోలీసులు ఎక్కడపడితే అక్కడ ఆపుతున్నారు. అన్ని డాక్యుమెంట్లు చూపించినా ఏదో ఒక కారణంగా ఆపుతున్నారు. డబ్బులు కట్టిన తర్వాతనే కదలనిస్తున్నారు. ఐదు నుంచి పదివేలు వసూలు చేస్తున్నారు. మేము చెల్లిస్తే ఎవడు చెల్లించమన్నాడని ఓనర్లు మమ్మల్ని తిడుతున్నారు. మా జీతాలు కట్ చేస్తున్నారు. మా బాధలు ఎవరితో చెప్పుకోవాలి.?(పిచ్చాటూరులో లోకేష్ వెళ్లి కూర్చుని లారీ డ్రైవర్ ను అడిగాడు)



**ఈ ప్రభుత్వం చేపలు పట్టడానికి మాకు వలలు ఇవ్వలేదు**

**-ఎం.విజయ్, మత్స్యకారుడు, రెప్పలపట్టు**

మేము రెప్పలపట్టు వాగులో చేపలు పడతాను. మూడేళ్ళుగా మాకు ఒక వల కూడా ఇవ్వలేదు. ఒక్కో చిన్నవాళ్ళ రూ.6000 పెట్టి కొనాల్సి వస్తుంది. గత ప్రభుత్వం లాగా ఈ ప్రభుత్వం వలలు ఇవ్వడం లేదు. మత్స్యకారులు ఉన్నారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసో తెలీదో అర్థం కావడం లేదు. (రెప్పలపట్టు వాగు వద్ద లోకేష్ వారితో మాట్లాడారు)



**90 రోజుల స్ట్రైక్ తో ఖాళీగా ఉంటున్నాం**

**- ఏకే. సరస, రెప్పలిపట్టు**

మా ఊర్లో ఉన్న 100 కుటుంబాల వారు చేపలు పట్టుకొని బతుకుతాం. చేపపిల్లల్ని వదిలే సమయంలో 90 రోజులు ఖాళీగా ఉండాల్సి వస్తోంది. సముద్ర మత్స్యకారులకు ఇచ్చినట్లుగా మాకు కూడా భత్యం ఇవ్వాలి. వ్యవసాయం చేసుకోవడానికి ఊర్లో ఎవరికీ సొంత భూమి కూడా లేదు.

**ప్రభుత్వం చేపల మార్కెట్ నిడిపితే మేమేం చేయాలి**



**-వడివేలు, పిచ్చాటూరు.**

మేము చికెన్ కొట్టు మీద జీవనం సాగిస్తాం. కానీ మేము చేసే పని కూడా ప్రభుత్వమే చేస్తామంటోంది. ప్రభుత్వం చికెన్, చేపలు అమ్మితే మేమేం చేయాలి.? మాకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతే ప్రభుత్వం చేపలు చికెన్ అమ్ముకోవాలి.

**మాట తప్పని బాటసారి నారా లోకేష్**

**-కొబ్బరినీళ్లిచ్చి అభిమానం చాటిన మస్తానమ్మకి తోపుడు బండి**

యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనను కలిసిన ప్రతీ ఒక్కరి కష్టాలు, సమస్యలు వింటున్నారు. వినడమే కాదు, తనకు చేతనైనంత సాయం చేస్తూ మాటపై నిలిచిన బాటసారిగా నిలుస్తున్నారు. తాను నడుస్తూ వేలాది మంది తమ కాళ్లపై తాము నిలబడేలా సాయం అందిస్తూ వస్తున్నారు నారా లోకేష్. ఇటీవల లోకేష్ పాదయాత్ర కాణిపాకం చేరింది. మస్తానమ్మ లోకేష్‌కి కొబ్బరి నీళ్లిచ్చి, అభిమానం చాటుకుంది. స్వయంఉపాధి పొందుతూ ఆదర్శంగా



నిలుస్తున్న మస్తానమ్మకి ఏదైనా సహాయం చేయాలనుకున్నారు లోకేష్. ఒక తోపుడు బండి ఉంటే కొబ్బరిబోండాలు అమ్ముకునేందుకు మరింత ఉపయోగంగా ఉంటుందని, తన సొంత డబ్బుతో బండి చేయించి కానుకగా పంపారు. ఐరాల మండల టిడిపి అధ్యక్షుడు గిరిధర్ బాబు,కాణిపాకం మాజీ సర్పచ్ మధు,మని నాయుడు,హరిబాబు,తవణంపలి మండల కన్వనర్ దిలీప్, ఖయ్యుమ్, అహ్మద్‌లు లోకేష్ పంపిన బండిని మస్తానమ్మకి అందజేశారు. తనకి బండి పంపిన నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపింది మస్తానమ్మ.

# జగన్ పళ్లు రాలగొట్టు జబర్దస్త్ ఆంటీ

## - మంత్రి రోజాకి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కౌంటర్

జబర్దస్త్ ఆంటీ అవినీతిని ప్రశ్నిస్తే, మహిళల్ని కించపరిచినట్టట. నా పళ్లు రాలగొడతానని జబర్దస్త్ ఆంటీ వార్నింగ్‌లు ఇస్తోంది. పళ్లు రాలగొట్టాల్సి వస్తే ముందుగా జగన్ రెడ్డి పళ్లు రాలగొట్టాలి ఆంటీ అని రోజాకి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వెంకటరెడ్డి కండ్రిగలో మహిళలతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నాకు చీర-గాజులు పంపుతానని ప్రకటించిన రోజాకి తెలుగు మహిళలు సారె పెట్టేందుకు వెళ్తే వారిని అరెస్టు చేయించిందన్నారు. సాటి మహిళల్ని అత్యంత దారుణంగా కొట్టించి, అరెస్ట్ చేయించిన రోజా మహిళల గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నన్ను పళ్లు రాలగొడతానంటోన్న జబర్దస్త్ ఆంటీ చంద్రబాబుని నడివీధిలో కొట్టాలి, కాల్చాలంటూ జగన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినప్పుడు జగన్ పళ్లు రాలగొట్టాల్సిందన్నారు. నా తల్లిని అసెంబ్లీలో అవమానించినప్పుడు ఏమైంది ఈ రోజా? అప్పుడు జగన్ రెడ్డి పళ్లు రాలగొట్టలేదు ఎందుకు జబర్దస్త్ ఆంటీ? అని నిలదీశారు. అవినీతి ఆరోపణలపైనా స్పందిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 16 హౌస్ కమిటీలు, 8 సీబిడీ కేసులు పెట్టారు. ఒక్కటీ నిరూపించలేకపోయారని, రాజశేఖర్ రెడ్డి, వైసీపీలో ఉన్న లక్ష్మీపార్వతి కూడా మాపై సుప్రీంకోర్టు వేసిన కేసుల్లో కనీసం ఆధారాలు కూడా చూపలేకపోవడంతో కేసులను కోర్టు కొట్టేసిందని తెలిపారు. ఇదీ మా చిత్త శుద్ధి జబర్దస్త్ ఆంటీ అంటూనే మేము మా ఆస్తులు ప్రతీ ఏటా ప్రకటిస్తున్నాం. మీ వైసీపీ లో మీరు, మీ 150 మంది దొంగలు కూడా ఆస్తులు ప్రకటించాలని నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# నా ప్రాణాలు అడ్డుపెట్టి అయినా కాపాడుకుంటా




### టిడిపి శ్రేణులకు చంద్రబాబు భరోసా
### ప్రజలు తిరగబడితే తలవంచక తప్పదు
### అసమర్థ పాలనతో రాష్ట్రం సర్వనాశనం
### జగన్ స్టిక్కర్లు తిరస్కరించాలి
### జగ్గంపేట రోడ్ షోలో చంద్రబాబు ప్రసంగం



"నా జీవితంలో ఎవరూ నాపై కేసులు పెట్టలేదు. కానీ ఈ సైకో సిఎం కేసులు పెట్టాడు. ఎన్ని కేసులు అయినా పెట్టుకో. ఈ సైకోలకు నేను భయపడను. టిడిపి కార్యకర్తలు కూడా భయపడాల్సిన పనిలేదు. మీ ప్రాణాలకు నా ప్రాణాలు ఇచ్చి కాపాడుకుంటా" అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి జగ్గంపేట లో జరిగిన భారీ రోడ్ షోలో చంద్రబాబు ప్రసంగించారు. చంద్రబాబు ప్రసంగానికి ప్రజలనుంచి పెద్ద ఎత్తున స్పందన వ్యక్తమయింది. చంద్రబాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడి సర్వనాశనం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పని అయిపొందని. ఇంటికి పోవటం తథ్యమని వెల్లడించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే



ఎవరైనా తలవంచాల్సిందే అని చెప్పారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన చేస్తున్న జగన్. చివరకు ఆ పోలీసులకు రావలసిన బకాయిలను సైతం చెల్లించటం లేదన్నారు. చేతగాని అసమర్థ పాలన కారణంగానే ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలు పెరిగాయని విమర్శించారు. మద్యం షాపులలో ఎక్కడ చూసినా జె బ్రాండ్ అమ్మకాలే చేస్తున్నారని, ఆన్ లైన్ లో నగదు ఎందుకు స్వీకరించటం లేదని ప్రశ్నించారు.

జగన్ పాలనలో రైతులు చితికి పోయారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ధాన్యం డబ్బులు సైతం ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్ట్ లు అన్నీ టిడిపి హయాంలోనే పూర్తయ్యాయని చెప్పారు. పురుషోత్తమపట్నం ప్రాజెక్ట్ ను టిడిపి హయాంలోనే పూర్తి చేశామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో సైకో సిఎం పోలవరం ను పూర్తిగా నాశనం చేశాడన్నారు. దేశం మొత్తం మీద అత్యధికంగా అప్పులు వున్న రైతులు ఆంధ్రప్రదేశ్ లోనే వున్నారని చెప్పారు. రైతులు అప్పుల ఊబిలో ఎందుకు కూరుకుపోయారో



జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ విధానాల కారణంగా భూముల విలువ సైతం పడిపోయాయన్నారు. అమరావతి కట్టండి, నేను సహకరిస్తాను అని అప్పట్లో జగన్ శాసనసభలో చెప్పడాని, తర్వాత మార్చిన మాటలు చూస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని వ్యాఖ్యానించారు. ఆర్థికమంత్రి బెంగుళూరు లో మూడు రాజధానులు అని మేము అనలేదు. ఒకటే రాజధాని అంటున్నాడని తెలిపారు. అందుకు సంబంధించి అసెంబ్లి లో బిల్లులు పెట్టాడు. దానిపై గట్టిగా పోరాడాం. కౌన్సిల్ లో అడ్డుపడితే కౌన్సిల్ రద్దు అన్నాడు. అని విమర్శించారు. సుప్రీం కోర్టులో కేసు వుంటే ప్రభుత్వ పెద్దలు రోజుకొక మాట మాట్లాడుతున్నారని చెప్పారు. రాష్ట్రానికి రెండు కళ్ళు అయిన అమరావతి, పోలవరం లను జగన్ పొడిచేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో చైతన్యం లేకపోతే ఇలాంటి పాలకులు ఇష్టం వచ్చినట్టు చేస్తారని చంద్రబాబు చెప్పారు. పరిశ్రమలు తరలిపోయి యువతకు ఉద్యోగావకాశాలు లేకుండా పోయాయన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిందేనన్నారు. తమ భవిష్యత్ కోసం యువకులంతా కలసికట్టుగా పోరాడాలని



పిలుపునిచ్చారు. తనకు అధికారం కొత్త కాదని. అయితే తన అవేదన అంతా రాష్ట్రం గురించేనని చెప్పారు. టిడిపి హయాంలో ఐటి ఉద్యోగాలు పొందిన వారంతా తనను మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 లో తన మాట విని వుంటే ఈ కష్టాలు వచ్చేవి కావన్నారు.

**స్టిక్కర్లు తిరస్కరించండి**

నా నమ్మకం నువ్వే జగన్ అంటూ ఇళ్లకు స్టిక్కర్లు వేస్తాడట. పథకాలు పోతాయని, ఉద్యోగాలు పోతాయని మీరు భయపడి స్టిక్కర్లు అంటించుకోవద్దు అని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీ తండ్రి, తాతలు ఆస్తులు ఇస్తే, పట్టాదారు పుస్తకంపైనా జగన్ ఫోటో ఎలా వేసుకుంటాడని ప్రశ్నించారు. ఆ దరిద్రమైన ఫోటో మనం ఎందుకు చూడాలన్నారు. ఎవరూ ఇంత దారుణమైన ఆలోచన చేయలేదని చెప్పారు. ప్రభుత్వం పై ఇప్పటివరకు 10వేలకు పైగా కోర్టు ధిక్కారణ కేసులు వున్నాయని



చెప్పారు. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న టిడిపి కార్యకర్తలపై కేసులు పెడుతున్నారన్నారు. జగన్ చేసిన అప్పులతో ప్రతి వ్యక్తిపై ఇప్పటికే రెండులక్షల రూపాయల అప్పు వుందని చెప్పారు. యువతకు గంజాయి అలవాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఏ విషయంలోనైనా మార్పు తేవచ్చు,కానీ గంజాయికి అలవాటు పడిన వారిని మనం మార్చలేము అని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానందరెడ్డి ని నేను హత్య చేశాను అని ఆరోపించాడు. ఇప్పుడు నిజాలు భయపడుతున్నాయి అని వ్యాఖ్యానించారు. జగన్ రాష్ట్రాన్ని హోల్ సెల్ గా దోచుకు తింటున్నారని విమర్శించారు.





# భారతీ సిమెంట్స్ కేసుపై సుప్రీంకోర్టులో ఏం జరిగింది ?

## సుప్రీంకోర్టులో బెంచ్ హంటింగ్




ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే విచ్ హంటింగ్ అంటాం. అలాగే, ఇప్పుడు సుప్రీంకోర్టులో బెంచ్ హంటింగ్ నడుస్తోంది. రాజకీయంగా కీలకంగా, క్రియాశీలకంగా ఉన్న కేసుల విచారణ బెంచ్ లు మారుతున్న తీరు కలకలం రేపుతోంది. భారతి సిమెంట్స్ కేసు విషయంలో ఇలాంటిదే మార్పే జరిగింది. ఉన్నట్టుం డి భారతి సిమెంట్స్ కేసును జస్టిస్ రామసుబ్రమణియన్ బెంచికి మార్చారు. ఈయన దగ్గరే వైసీపీ ఎంపీ ఎస్ నిరంజన్ రెడ్డి కొడుకు లా క్లర్క్‌గా ఉన్నాడు.

**అసలు ఏం జరిగిందో చూద్దాం !**

భారతి సిమెంట్స్ లో జగన్ కుటుంబం వాటా 49 శాతం. జగన్ భార్య భారతి రెడ్డి ఈ కెంపెనీలో డైరెక్టర్ గా ఉన్నారు. 2016 నుంచి ఆమెపై ఈడీ కేసుల్లో విచారణ జరుగుతోంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, ఆయన కొడుకు జగన్ మోహన్ రెడ్డి అడ్డగోలు మార్గాల్లో, కుట్ర పూరితంగా భారతి సిమెంట్స్ కోసం గనుల లీజులు పొందారని సీబీఐ పెట్టిన కేసు, చూపిన ఆధారాలను బట్టీ ఈడీ ఈ విచారణ జరుపుతోంది. క్విడ్ ప్రో కో ఆరోపణలు, ఈడీ విచారణలు జరుగుతున్నా భారతీ సిమెంట్స్ ప్రభుత్వ ఆర్డర్లు పొందుతూనే ఉంది. అనేక కంపెనీలు, వ్యక్తుల నుంచి జగన్ లంచాలను క్విడ్ ప్రోకో గా తీసుకున్నారు. తన కంపెనీల్లో పెట్టుబడులు పెట్టించారు. అప్పటి వైఎస్ ప్రభుత్వం చేత వారికి లాభం చేకూర్చారు. ఆ పెట్టుబడులు వచ్చిన మార్గాలపై కూడా అనేక ఆధారాలు ఉన్నాయి - అని 2016లో ఈడీ చెప్పింది. మనీ లాండరింగ్ కేసు పెట్టిన ఈడీ, 749 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. చట్ట విరుద్ధమైన మార్గాల్లో నాటి వైఎస్ ప్రభుత్వం నుంచి కడప జిల్లాలో లైమ్ స్టోన్ గనుల లీజులు పొంది, వాటి నుంచి భారతీ సిమెంట్స్ ఎలా లబ్దిపొందిందో కూడా ఈడీ స్పష్టంగా చెప్పింది. 152 కోట్ల విలువైన లైమ్ స్టోన్ తవ్వకాలు జరిగాయని నిర్ధారించింది. దీనికి సంబంధించి 2019, జూలై 26న 152 కోట్ల విలువైన ఆస్తుల్ని ఈడీ ఫ్రీజ్ చేసింది. ఆ ఆస్తుల్ని భారతీ సిమెంట్స్ కు అప్పగించి, అంతే విలువైన బ్యాంకు గ్యారెంటీని ఈడీకి సమర్పించాలని పీఎంఎల్ఏ అప్పిలేట్ ట్రైబ్యునల్ ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను ఈడీ తెలంగాణ హైకోర్టులో సవాలు చేసింది. ఆ ఉత్తర్వులను సమర్థించిన హైకోర్టు ఈడీ పిటిషన్ ను ఏప్రిల్ 27, 2022న కొట్టేసింది. ఇదే విషయంలో ఈడీ ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇక్కడే కథ మలుపు తిరిగింది.

**ఇప్పుడు ఏం జరిగిందంటే**

రాజకీయంగా కీలకమైన ఈ కేసు ఈ ఏడాది జనవరి 30న జస్టిస్ క్రిష్ణ మురారి, జస్టిస్ రామ సుబ్రమణియన్ సభ్యులుగా ఉన్న ద్విసభ్య ధర్మాసనానికి లిస్ట్ అయ్యింది. వాయిదా కోరితే ధర్మాసనం అంగీకరించింది. ఫిబ్రవరి 06వ ప్రత్యేకంగా విచారించాలని కూడా నిర్ణయించింది.

ఫిబ్రవరి 06 వచ్చేసరికి అనూహ్య మార్పులు జరిగాయి. విచారణ బెంచ్ మారిపోయింది. జస్టిస్ మురారి, జస్టిస్ అమానుల్లా బెంచ్ విచారిస్తుందనే సమాచారం వచ్చింది.

ఆ తర్వాత కేసు కోర్టు నంబర్ 15లో విచారణ జరుగుతుందన్న సమాచారం వచ్చింది. జగన్ కు వ్యతిరేకంగా ఈడీ అప్పీల్ చేసింది అనే విషయం కూడా కేసులో డిలీట్ అయిపోయింది. ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఈ 15వ నంబర్ కోర్టు జస్టిస్ రామసుబ్రమణియమ్ పరిధిలో ఉన్నది. ఇలా కేసులో కొంత భాగం ఎందుకు డిలీట్ అయ్యింది, విచారణ ఉన్నట్టుండి 15వ నంబరు కోర్టుకు ఎందుకు మారింది - అనే ప్రశ్నలకు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ సమాధానం ఇవ్వడం లేదు.

**అసలు విచారణే జరగక ముందే ఎందుకు వాయిదా పడింది ?** ఆల్రెడీ విన్న భాగాలు మినహా మిగతా అంశాలు అనే మాట ఎందుకు వాడారు ? రిజిస్ట్రీ సడెనుగా ఎందుకు విచారణను కోర్టు నంబర్ 15కు బదిలీ చేశారు ? కీలకమైన అంశాలు కేసులో ఎలా డిలీట్ అయ్యాయి ? ఇవన్నీ సమాధానం దొరకాల్సిన ప్రశ్నలు.ఇలా ఎందుకు జరిగింది అని లాయర్లు ఆరా తీస్తే కొన్ని సంగతులు బయటపడ్డాయి. వైసీపీ ఎంపీగా ఎస్ నిరంజన్ రెడ్డి కొడుకు ఈ జస్టిస్ రామసుబ్రమణియన్ దగ్గరే క్లర్క్‌గా పని చేస్తున్నారు. ఇదే విషయం సుప్రీంకోర్టులో కలకలం రేపుతోంది. కేసుల్లో కొంత డిలీట్ అవ్వడం, సడెనుగా ఇలా బెంచులు మారడం వెనుక కొందరి జోక్యం, కొన్ని శక్తుల ప్రమేయం ఉందనేది స్పష్టంగా అర్థమవుతోంది. మనీలాండరింగ్ తో ముడిపడి, రాజకీయంగా ఇంతటి కీలకమైన కేసు విషయంలో సుప్రీంకోర్టు రిజిస్ట్రీలోనే అక్రమాలు జరుగుతున్నాయన్న ఆందోళన న్యాయ వర్గాల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఎలాంటి కారణం లేకుండా విచారణ ఇలా బెంచులు మారడం ఏంటి ? పైగా రాజకీయ పార్టీతో సంబంధాలున్న వ్యక్తులే క్లర్కులుగా ఉన్న జడ్జి దగ్గరకి, అంతకు ముందు అదే రాష్ట్ర హైకోర్టు జడ్జిగా కూడా పని చేసిన న్యాయమూర్తి దగ్గరకే ఈ విచారణ చేరడం ఏమిటి అనే ప్రశ్నలు న్యాయ వ్యవస్థను కుదిపేస్తున్నాయి. సుప్రీంకోర్టు నిర్వహణలో అసాంఘిక జోక్యం పెరిగిందని, పారదర్శకత, న్యాయం అనే మాటలకు కాలం చెల్లిందని రుజువు చేస్తున్న ఘటన ఇది.

## ఉత్తరాంధ్ర గళం వినిపించేలా టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి : మాజీ మంత్రి కోండ్రు



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా బరిలోఉన్న టీడీపీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు ను ఉత్తరాంధ్ర లోనే అత్యధిక మెజారిటీ రాజాం నియోజకవర్గం లోనే అధికంగా పోల్ అవ్వాలని రాజాం మండలం శ్యాంపురం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పరిచయ వేదిక కార్యక్రమంలో కోరారు.టీడీపీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని వ్యక్తిని ప్రకటించడం శుభపరిణామమని దీన్ని స్వాగతిస్తున్నామన్నారు,అన్నివర్గాల ఉపాధ్యాయులు ఉత్తరాంధ్రలోనే 3 లక్షలమంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని ప్రతీ ఒక్క గ్రాడ్యుయేట్ ఓటర్ ఉత్తరాంధ్ర అభివృద్ది సంక్షేమం కోసం మరియు శాసనమండలిలో ఉత్తరాంధ్ర గొంతు వినిపించేలా తెదేపా అభ్యర్థిని గెలిపించాలన్నారు, తేదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతోనే వైసీపీ కు పతనం మొదలవ్వాలి కోండ్రు అన్నారు.తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవులు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో 34 నియోజకవర్గలకు ప్రాతినిధ్యం వహించే తెదేపా ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించే తెలుగుదేశం పార్టీ కి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగుల భద్రతకోసం ఉద్యోగుల భవిష్యత్ కోసం తమ గళాన్ని వినిపించేలా శాసనమండలికి వెళ్ళే విధంగా గెలిపించాలని ఈ సమావేశంలో కోరారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో కోడెల చిరస్థాయిగా బతికే ఉంటారు : శివరాం



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోతుందని నియోజకవర్గ పార్టీ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. రాష్ట్ర పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇదేమి కర్మ కార్యక్రమాన్ని బుధవారం సత్తెనపల్లి రూరల్ మండలం డిడి పాలెం గ్రామంలో అట్టహాసంగా జరిగింది. గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువనేత డాక్టర్ కోడెల శివరాం రాకతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మహిళలు మంగళహారతులతో సాధర స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా యువనేత డాక్టర్ కోడెల శివరాం మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు నేడు మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన అభివృద్ధి మాత్రం ప్రతి ఒక్కరు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు. రాష్ట్రంలో నేడు నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని నేటి యువత త్వరలోనే వారిని నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డిని గద్దె దింపడం తధ్యమన్నారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేనున్నాను



ఆటో డ్రైవర్ కు భరోసా
బెయిల్ పై విడుదలైన మహిళలకు అభినందన

ఆదుకునే తీరు అందర్నీ ఆకట్టుకుంటోంది. నగరిలో మంత్రి రోజా ఇంటికి చీర, గాజులు ఇచ్చేందుకు వెళ్ళి అరెస్టు అయి బెయిలుపై విడుదలైన మహిళలు బుధవారం లోకేష్ ను కలిశారు. యువగళం పాదయాత్ర విడిది కేంద్రమైన రాయపేడులో చిత్తూరు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అరుణ తో పాటు వారంతా లోకేష్ ను కలుసుకున్నారు. గట్టిగా పోరాడారు అంటూ వారందరినీ లోకేష్ అభినందించారు. మహిళా కార్యకర్తలపై పోలీసులు చేయి చేసుకోవటం దారుణమని వ్యాఖ్యానించారు. తెలుగు మహిళలు చేసిన తప్పు ఏమిటి? మహిళల్ని కించపరచే విధంగా మాట్లాడుతున్న మంత్రి రోజా ఇంటికి వెళ్ళి చీరలు, గాజులు ఇవ్వాలని ప్రయత్నించటం నేరమా? అని ప్రశ్నించారు. దళిత మహిళలపై పోలీసులు చేయిచేసుకొని నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం దారుణమన్నారు. తప్పుడు కేసు అయినందునే వెంటనే బెయిల్ లభించిందని చెప్పారు.

ఈ సందర్భంగా తెలుగుమహిళలు ప్రయాణించిన ఆటోను పోలీసులు లాక్కున్నారని డ్రైవర్ హమీద్ బాషా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే లోకేష్ స్పందించారు. నీకు నచ్చిన ఆటో సెలెక్ట్ చేసుకో. నేను కొనిపెడతా. వారం రోజుల్లో నీకు కొత్త ఆటో అందిస్తా. అని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మంత్రి అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని పిలుపునిచ్చారు.



మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వి. చిరంజీవిరావు.



మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థి డాక్టర్ వి. చిరంజీవిరావు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# ఉత్సవ విగ్రహాలుగా సర్పంచులు : వైబీపీ



రాష్ట్రంలోని గ్రామీణ ప్రజల, సర్పంచుల సమస్యలపై ఏలూరు సిటీలోని పాత బస్టాండ్ దగ్గర హొటల్ స్వాగత్ లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణా, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాల రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆం.ప్ర. పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని, దానిలో భాగంగానే క్రొత్తగా గృహ సారధులని, సచివాలయ కన్వీనర్లుని నియమించి సర్పంచులను, ఎంపీటీసీలను, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలు లాగా మార్చి వేస్తుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. సర్పంచుల నిధులు ,విధులు, అధికారాల సాధన కోసం మరియు కేంద్ర ప్రభుత్వం 14 ,15వ ఆర్థిక సంఘం ద్వారా 12918 గ్రామాల సర్పంచులకు పంపిన రూ,.8660 కోట్ల రూపాయలు తిరిగి సర్పంచుల ఖాతాల్లో జమ చెయ్యాలని, గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను సర్పంచుల అధ్వర్యంలోకి తీసుకురావాలని అన్నారు. సర్పంచులకు , ఎంపీటీసీ లకు రూ:15 వేలు - అలాగే ఎంపీపీ లకు, జడ్పీటీసీ లకు రూ,,30000 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, ఉపాధి హామీ నిధులు కూడా గతంలో మాదిరే సర్పంచులకు ఇవ్వాలని అన్నారు. పాత పద్ధతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, గత మూడు స్నర సంవత్సరములుగా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన గ్రామపంచాయతీల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, పిల్లి సత్యరాజు, ఉపాధ్యక్షులు వినోద్ రాజు, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్, కృష్ణా తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు వసంత కుమార్, పోతుల అన్నవరం తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై చదలవాడ ఆరా



నరసరావుపేట పట్టణంలోని స్థానిక 31వ వార్డులో బుధవారం "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా చదలవాడ అరవిందబాబుకు వార్డు ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు పాల్గొని వార్డులోని ప్రజల సమసలను అడిగి తెలుసుకున్నారు.వైసీపీ ప్రభుత్వంలో దోపిడి,దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు.సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదన్నారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మట్టి మాఫియా,రేషన్ మాఫియా,మద్యం మాఫియాతో ప్రజలను నిలువున దోచుకుంటున్నారన్నారు.ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరాచకాలను ఎండగట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహనకృష్ణ,మాదక ప్రసాద్,పూజల చౌడయ్య,రవి, షేక్ బాజీ,ఎస్.వి.ఆర్.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్మోహన్ రెడ్డిది మాయామశ్చీంద్ర జీవితం అని నేనంటా..కాదని చెప్పగల ధైర్యం వైసీపీనేతలకు, మంత్రులకు ఉందా? ఏ ప్రశ్నఅడిగినా జగన్ సమాధానంచెప్పరు. కానీ చంద్రబాబు ప్రజలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతారు.

- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

# ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చేందుకే నాటకాలు : ఆలపాటి, పరుచూరి





ప్రజల్ని మోసగించడానికి, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చడానికే జగన్ రెడ్డి, ఆయన పరివారం రాజధాని అంశంపై నాటకాలు ఆడుతున్నారని మాజీమంత్రి శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఎవరిని మోసగించడానికి గతంలో మూడు రాజధానులని, ఇప్పుడు విశాఖపట్నమే రాజధాని అంటున్నావు? దోపిడీ కబ్జాలతో విశాఖకేంద్రంగా కొట్టేసిన ఆస్తుల్ని కాపాడుకోవడానికే జగన్ రాజధాని విశాఖ అంటున్నాడని వాపోయారు. "ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో విశాఖపట్నమే రాష్ట్రరాజధాని అని, తానుకూడా కొద్దినెలల్లో అక్కడికే వెళ్తున్నట్టు చెప్పాడు.

తరువాత సజ్జల రామకృష్ణారెడ్డి విశాఖే రాజధాని అంటే, నిన్న బెంగుళూరులో మంత్రి బుగ్గన, నేడు అంబటీరాంబాబు కూడా అదేవల్లెవేశారు. విజయ సాయిరెడ్డేమో నిన్నరాజధానుల అంశంపై అనధికార బిల్లుని పార్లమెంట్ లో ప్రవేశపెట్టారు. ఈ విధంగా పొంతన లేకుండా వ్యవహరిస్తున్న వైసీపీనేతలు, ముఖ్యమంత్రి వారికి న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందో లేదో చెప్పాలి. రాజధాని ముసుగులో కులతత్వాలు రెచ్చగొట్టి, ప్రాంతీయవాదాన్ని తెరపైకి తెచ్చి, ప్రజల్ని విభజించి పాలించాలని చూడటం జగన్ అండ్ కో కి న్యాయమా అని ప్రశ్నించారు.

## పాడేరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



పాడేరు నియోజకవర్గం పాడేరు మండలం మోదపల్లి పంచాయతీలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అంటూ చేపట్టిన కార్యక్రమంలో గిరిజనులకు ద్రోహం చేస్తున్నటువంటి ఎండగడుతూ గిరిజనులకు మూడు ఎకరాలు ఉన్నాయని వారి పెన్షన్లు తీసేయడం జరిగిందని గిరిజనులకు అభివృద్ధి జరిగిందంటే కేవలం తెలుగుదేశం పార్టీ వల్ల జరిగిందని పాడేరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి యం.వి.వి.ప్రసాద్ అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



పాలకొండ నగర పంచాయతీ (ఇందిరా నగర్ కోలని,వడమ) 5,6,7,8 వార్డ్ లలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి "కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇందార్జ్ శ్రీ నిమ్మక.జయక్రిష్ణ" పాల్గొన్నారు.



శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ఆదేశాల మేరకు వేపాడ మండలం, కె.జి.పూడి గ్రామంలో టి.ఎన్.ఎస్.ఎఫ నాయకులు, టీడీపి యువత, కార్యకర్తలు సమక్షంలో జగనాసుర రక్తచరిత్ర గోడ పత్రికలను అంటించడం జరిగింది.

# అందని ఆసరా డబ్బులు : ధర్మవరం గణేష్



అందని ఆసరా డబ్బులు - ధర్మవరం గణేష్ కుమార్ సంతపేటలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో 47 వ డివిజన్ ఇందార్జ్, నెల్లూరు

టీడిపి నగర అధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు పాల్గొన్నారు . ఇంటి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ ఫిబ్రవరిలో కూడా అందని ఆసరా డబ్బులు. ఇప్పటికే అమ్మఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్లలో ఒక్కోవాయిదా ఎగ్గొట్టిన జగన్ సర్కార్, పెండింగ్ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో, ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు, డాక్టర్ గణేష్ కుమార్ , కల్వకుంటభాస్కర్ , వీరమల్లు చంద్ర , మన్నారు స్వామి , గజ్జెల నాగర్జున , అద్దంకి చంద్ర సిద్ధకళ తదితరులు పాల్గొన్నారు.

## జగనాసుర రక్త చరిత్ర పుస్తకం ఆవిష్కరణ



బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్వివిఎస్కెకె రంగారావు (బేబినాయన) ఆదేశాను సారం బొబ్బిలి కోటలో మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ "జగనాసుర రక్తచరిత్ర" అనే పుస్తకాన్ని బొబ్బిలి నియోజకవర్గ స్థాయిలో గల ముఖ్య నాయకుల చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ వివేకానందరెడ్డి దారుణమైన హత్య కేసులో సూత్రధారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నవారైనా సరే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది.ఈనేపథ్యంలో వాస్తవాలతో కూడినటువంటి "జగనాసుర రక్తచరిత్ర" అనే పుస్తకాన్ని ప్రజలకోసం విడుదల చేయడం జరిగిందని తెలియపరచారు.

# పరిజ్ఞానం లేని వైసీపీ నేతలు : వర్ల రామయ్య



చదువుసంధ్యలులేని అవగాహ నారాహిత్యులు, విషయ పరిజ్ఞా నం లేని మూర్ఖులైన వైసీపీ నేతలు లోకేశ్ భాషపై అవాకులు చవాకులు పేలుతున్నారు. చేతిలో అవినీతి పత్రిక, చెత్తఛానల్, 5రూపాయల పేటీఎంబ్యాచ్ ఉందని పనిగట్టుకొని ఆయన చదువు, వ్యక్తిత్వం, మాటతీరు, భాషపై విషప్ర చారం చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు.రోజా, బొత్స సత్యనారాయణ, అంబటిరాంబాబు, సజ్జలరామకృష్ణారెడ్డి సహా, వైసీపీ నేతలంతా వారినాయకుడి మాటతీరు, వంకరభాషపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నామని అన్నారు.

## జెమ్మాదేవిపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' రచ్చబండ కార్యక్రమం

లక్కవరపుకోట మండలం, జెమ్మాదేవిపేట గ్రామంలో.మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమానికి శృంగవరపుకోట నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పాలరాంప్రసాద్ పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

> వివేకా హత్య కేసులో వేళ్ళన్నీ తాడేపల్లి పాలెస్ వైపే చూపిస్తున్నాయి. నాడు మీ సాక్షిలో నారావారి రక్తా సుర చరిత్ర అని పెద్ద హెడ్డింగులు పెట్టి రాసారు. నేడు జగన్ రక్తాసుర చరిత్ర బహిర్గతమయింది.
>
> – గన్ని వీరాంజనేయులు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు



# తోట త్రిమూర్తులుకి లాభాలు వచ్చే పనులు తప్పా పేదల గోడు పట్టదా : వేగుళ్ళ



పురపాలక శాఖా మాత్యులచేత 2109 టిడ్కో ప్లాట్ లు ప్రారంభించబడి 4 నెలలు పూర్తిఅయ్యి 5వ నెలలో కి అడుగుపెట్టిన వారికీ కనీస అవసరాలైన కరెంట్, మంచి నీరు, వాడకం నీరు కల్పించకపోవడం చాలా దారుణమని ఎమ్మెల్యే వేగుళ్ళ విమర్శించారు. టిడ్కొ ఇళ్లపై ఎన్నిసార్లు మాట్లాడుకున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే కనిపిస్తుంది తప్పితే పురోగతి మాత్రం కనిపించడం లేదని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విమర్శించారు. కాలి ప్రమాధానికి గురైనప్పటికి ఎమ్మెల్యే వేగుళ్ళ వీల్ చైర్ పై గొళ్లపుంత టిడ్కో అపార్ట్మెంట్ ల వద్దకు వచ్చి, అక్కడి సమస్యలపై ప్రజలు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇప్పటి వరకు ఎన్ని బ్లాక్ లకు మంచినీటి సరఫరా అందించారని టిడ్కో అధికారులను ఆరా తీశారు. మొత్తం 67 బ్లాక్ లకు గానూ 40 బ్లాక్ లకు మంచినీటి సరఫరా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మరి మిగిలిన బ్లాక్ లకు ఎప్పుడూ ఇస్తారని వేగుళ్ల ప్రశ్నించారు. ప్రజలు నివాసం వుండేలా వస్తే ఇవ్వగలమని అధికారులు తెలియజేయగా కనీస వసతులు ఏర్పాటు చేయకుండా ప్రజలు ఎలా వస్తారని ప్రశ్నించారు. నీరు, విద్యుత్ కనీస అవసరాలని, ఈ రెండు వుంటేనే ప్రజలు రాగలరనీ తెలిపారు. కొన్ని చోట్ల కుళాయి టేప్ లు చోరీకి గురవుతున్నాయని అధికారులు తెలియజేయగా కనీసం డమ్మీలు ఏర్పాటు చేసైన అందజేయాలని, నివాసానికి వచ్చిన అనంతరం టేప్ లు బిగించాలని సూచించారు. అవసరమైతే పురపాలక సంఘం తరుపున ప్లంబర్ నీ ఏర్పాటు చేయాలని కమీషనర్ త్రిపర్ణ రామ్ కుమార్ కు సూచించారు. విద్యుత్ కనెక్షన్ లు ఎన్ని ఇచ్చారని ఆరా తీయగా 850 ఇచ్చినట్లు వెల్లడించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# తుగ్లక్ పాలనలో రాష్ట్రం అంధకారం : బడేటి చంటి



తుగ్లక్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఎద్దేవా చేశారు. ఏలూరులో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏలూరు 45వ డివిజన్ ఆదివారపు పేట శివాలయం దగ్గర నుండి బుధవారం బడేటి చంటి పాదయాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ కాలంలో ఎన్నో కష్టాలు పడుతున్నామని, ప్రతి క్షణం ఆందోళనతో జీవించాల్సి వస్తోందని పలువురు బడేటి చంటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలు వంటివి నిర్వహించకూడదని పేర్కొంటూ పోలీసులు బడేటి చంటి పాదయాత్రను అడ్డుకున్నారు.

# జగనాసుర రక్త చరిత్ర పుస్తకం, వాల్ పేపర్ ఆవిష్కరణ



గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తకం ,వాల్ పేపర్ ఆవిష్కరించిన గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు. ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి సొంత బాబాయ్ చంపి మూడున్నర సంవత్సరాలు అయినా ఇంతవరకు కేసును తప్పు ద్రోవ పట్టించి ఎలాంటి కారణం లేని మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు చంపించారని అనడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు ఆరు ముళ్ళ కృష్ణారెడ్డి, పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జూపల్లి సురేష్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మండవ అన్వేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం, మండల తెలుగు యువత అధ్యక్షుడు చీమలదండు రామకృష్ణ, జాస్తి శేషు, జొన్నలగడ్డ సుధాకర్,క్లస్టర్ ఇంచార్జ్ తంగిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భీమడోలులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



భీమడోలు మండలం, పోలసానిపల్లి గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. భీమడోలు మండలం, పోలసానిపల్లి గ్రామంలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ అందరి వద్దా వారి సమస్యలను తెలుసుకుని పార్టీ ఇచ్చిన నమూనా పత్రంలో వారు చెప్పిన సమస్యలు వ్రాసుకున్న ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు.

గన్ని మాట్లాడుతూ వివేకా హత్య కేసులో వేళ్ళన్నీ తాడేపల్లి పాలెస్ వైపే చూపిస్తున్నాయి. నాడు మీ సాక్షిలో నారావారి రక్తా సుర చరిత్ర అని పెద్ద హెడ్డింగులు పెట్టి రాసారు నేడు జగన్ రక్తాసుర చరిత్ర బహిర్గతమయింది. బాబాయ్ హత్యకేసులో జగన్ కుటుంబం మొత్తాని విచారణ చేయాలి. అపుడే దొంగలు దొరుకుతారు. ఉపాధ్యాయులు ప్రభుత్వం మీద గుర్రుగా ఉన్నారని ఎన్నికలలో వారిని తప్పించావు. రాబోయే రోజుల్లో నీకు తగిన గుణపాఠం చెపుతారు.



రామచంద్రపురం నియోజకవర్గం, రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో ఇదేమి ఖర్మ – మనరాష్ట్రానికి అనే కార్యక్రమం రామచంద్రపురం మండలం ద్రాక్షారామ లో నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం, పరిశీలకులు కాకినాడ రామారావులు పాల్గొనగా ఇదేమి ఖర్మ – మనరాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై మెయిన్ రోడ్‌లో ప్రచారం నిర్వహించారు.



న్యూ రాజరాజేశ్వరి పేట లోని బుడమేరు ఆక్రమణ వ్యవహారంపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆక్రమణకు గురైన స్థలాన్ని బొండా ఉమామహేశ్వరరావు పరిశీలించడం జరిగినది.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వ్యక్తిగత లబ్ది కోసమే జయమంగళ వెంకటరమణ వైసీపీలోకి వెళ్లారు. కైకలూరులో టీడీపీ జెండా ఎగరేస్తాం.చంద్రబాబు సూచనతో మరో నాలుగు రోజుల్లో కైకలూరుకు కొత్త ఇన్చార్జిని ప్రకటిస్తాం - కొల్లు రవీంద్ర , మాజీ మంత్రి



## టెండర్ల ప్రక్రియను ఎలా రద్దు చేస్తారు ?

నాగాయలంక కోడూరు పైప్ లైన్ టెండర్ల రద్దుపై మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అనుచరుడికి కాంట్రాక్టు దక్కక పోవటంతో టెండర్లను రద్దు చేసిన ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు. పోటీ టెండరు దారుడికి ఫోన్ చేసి బెదిరించిన షాడో ఎమ్మెల్యే. షాడో ఎమ్మెల్యే కు టెండరు దక్కక పోవటంతో ఏకంగా టెండర్ల ప్రక్రియను ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించిన మండలి బుద్ధప్రసాద్. షాడో ఎమ్మెల్యే కు అనుకూలంగా నిభందనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. మీ స్వార్థానికి నియోజకవర్గ అభివృద్ధిని ఫణంగా పెడతారా అంటూ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబును బుద్ధ ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు.



## 'జగనాసుర రక్తచరిత్ర' పుస్తకావిష్కరణ

గన్నవరం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గన్నవరం మండల అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ సొంత బాబాయ్‌ని చంపి కేసును తప్పుద్రోవ పట్టించి నారా చంద్రబాబునాయుడు గారు చంపించారని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు ఉంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు ఆరు ముళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తెనాలి నియోజకవర్గం కొలకలూరు గ్రామంలో జరిగిన జనజాగృతి యాత్ర, ఇదేమికర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రివర్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు.



కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, మాగంటి (వెంకటేశ్వరరావు) బాబు, కమ్మిలి విటల్, ఎక్స్-జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, కైకలూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, టిడిపి నాయకులు.

## టిడ్కో గృహాల పరిశీలన

అడవితక్కెళ్లపాడు, పొత్తూరులో నిర్మించబడి నిర్మాణ దశలో ఉన్నటువంటి టిడ్కో గృహాలను, జగనన్న లేఅవుట్లను తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు పరిశీలించారు. టిడ్కో గృహాలు, లే అవుట్లలో స్థలాలు కేటాయించబడిన లబ్ధిదారులతో కలిసి పరిశీలించి అందులో జరుగుతున్న లోపభూయిష్టమైన నిర్మాణాలను కనీస నాణ్యత లేకుండా నిర్మిస్తున్న పునాదుల గురించి అధికారులకు వివరించారు. తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజలను మోసం చేస్తూ చంద్రబాబు హయాంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు నేటికీ అందించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## జగన్ దుర్మార్గపు పాలనకు చమరగీతం పాడాలి : కోవెలమూడి రవీంద్ర



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ 45వ డివిజన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) పాల్గొన్నారు. ఇంటి ఇంటికి తిరిగి ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకొని అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్తున్నారు అని, పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, లభించని ఇసుక, పెరిగిన సిమెంటు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పెంచడం పరిశీలిస్తే వైసీపీ దుర్మార్గపు పాలన అర్థం అవుతుందని, రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసాడు అని.దీంతో రాష్ట్రంలో ప్రజలందరూ అష్టకష్టాలు పడుతున్నారని, జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఖర్మ పట్టింది అని విమర్శించారు.

# జగన్ తుగ్లక్ పాలనతో దీనస్థితిలో అన్నదాతలు

తుగ్లక్ జగన్ పరిపాలనలో రైతులు చాలా దారుణ పరిస్థితిలో ఉన్నారని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం ఆర్డీవో కార్యాలయం నందు బుధవారం ఉదయం రైతులు, రైతు నాయకులు, తెదేపా నేతలతో కలిసి ధాన్యం రైతులకు వెంటనే బకాయి డబ్బులు చెల్లించాలని మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆర్డీవోకి వినతి పత్రం అందజేసారు. ధాన్యం కొనుగోలు జరిగి రెండు మూడు నెలలు కావస్తున్న ఇంకా రైతులు ఖాతాకు డబ్బులు జమ కాలేదు. రైతును కంటతడి పెట్టిన ఏ ప్రభుత్వం నిలబడదు. రైతులు వారి గోడును



వెల్లబోసుకుంటున్నారు.గత తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో సక్రమంగా ధాన్యం కొనుగోలు జరిగాయని. డ్వాక్రా మమహిళలచే కూపన్లు జారీ చేసి కొనుగోలు జరిగేవని. ఎక్కడ ఏ ఇబ్బంది ఉండేది కాదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవస్థలని అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు.

## సేవాలాల్ చూపిన మార్గం సదా అనుసరణీయం



మానవాళికి ధర్మమార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహరాజ్ అవతరించారని మైలవరం నియోజకవర్గ గిరిజన విభాగం తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. బుధవారం రూరల్ మండలం, గొల్లపూడి కార్యాలయంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవా లాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ గిరిజన అనుబంధ విభాగ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు.

## యువగళంకు మద్దతుగా గుంటూరు జిల్లా బిసి దళం



చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజక వర్గములో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొని గుంటూరు బీసీ దళం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు గట్టి శ్రీనివాస్, మేకపోతుల సోమశేఖర్, వంగర ఏడుకొండలు, రాష్ట్ర బట్రాజు సాధికార కన్వీనర్ హనుమంత రాజు తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్ర కేసరికి అత్యున్నత గౌరవాన్నిస్తే, వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విగ్రహం తగలబడింది. కాలిన విగ్రహం స్థానంలో నూతన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి.

- కందుల నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే

# లక్షల మంది యువతను మోసం చేసిన జగన్ : శ్రీనివాసులు రెడ్డి, దినేష్‌రెడ్డి



లక్షలమంది యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ అని యువత ఇప్పటికైనా గుర్తించాలని కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ, తూర్పు రాయలసీమ శాసన మండలి సభ్యులు గా కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించం డని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు యువత మీద ఉంది యువత భవిత ప్రస్నార్ధకం చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను మరింత సమర్థంతంగా నడిపిస్తాం వెట్టి చాకిరి చేయించకుండా గౌరవంగా వారిని మరింత ఆనందంగా పని చేసేలా కావలసిన సంస్కరణలు అమలు చేస్తామని తెలిపారు. యువత ఉపాధి కోసం అవసరమైన పారిశ్రామిక అభివృద్ధి కోసం ఈముఖ్యమంత్రి చేసిన కార్యక్రమాలు ఏమిటి ఎందుకు నిర్లక్ష్యం గా ఉన్నారో యువత ఆలోచించాలని కోరారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన పరిశ్రమలు యువతకి ఎన్ని ఉపాధి అవకాశాలు కల్పించారు మనం చూశాం పక్క రాష్ట్ర తెలంగాణ ఈరోజు కేవలం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హైటెక్ సిటీ ద్వారా ఆర్థికంగా ముందుకు పోతుంది అనేది వాస్తవం అనే విషయం గుర్తుకు పెట్టుకోవాలి అని తెలిపారు. పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, కోవూరు మండలంలో గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు శాసన సభ్యులు గా కోట్ల రూపాయలు నిధులతో ఎంత అభివృద్ధి చేశారో తెలిపారు. నేడు శాసనసభ్యుడిగా ప్రసన్న ఏమి సాధించారో తెలపాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమం పేరుతో జగన్ అండ్ కో లూటీ

– నెల్లూరులో టీడీపీ నేతల ఇదేమి కర్మ నిరసన కార్యక్రమం



ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోం దని, టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమ నే విషయాన్ని ప్రజలు గుర్తించారని నెల్లూరు జిల్లా 44వ డివిజన్ ఇన్‌ఛార్జ్ దర్శి హరి కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ ఇన్ ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనల మేరకు ఇంటింటికి ఇదేం కర్మ మన రాష్ట్రానికి అంటూ నిరసన కార్యక్ర మాన్ని చేపట్టారు. వైసీపీ అరాచక పాలనపై రూపొందించిన కరప్రత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను ఇలా అన్ని విధా లుగా ప్రజలు దోపిడీకి గురౌతున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో జగన్ అండ్ కో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, రూ.10లు సంక్షేమం ఇచ్చి, రూ.100లు దోచేస్తున్న జగన్ సర్కార్‌కు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని దర్శి హరికృష్ణ కోరారు.

## జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ



నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సులూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మృదుస్వభావి అయిన జగన్ చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని జగన్మోహన్ రెడ్డి రాజకీయ స్వలాభం కోసం హత్య చేసి ఆ నెపాన్ని ఆరోజు తెలుగుదేశం పార్టీపై మోపుతూ తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నీలాప నిందలు వేసి వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. బాబాయ్ గొడ్డలి పోటును గుండెపోటుగా చిత్రీకరించి తన సొంత మీడియా సాక్షి లో గుండెపోటు అని విజయ్ సాయి రెడ్డి దగ్గర ప్రచారం చేపించి సాక్షాలు తారుమారు చేయడంలో విఫలమయ్యారని చెప్పారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com




పేదల ఆకలి తీర్చేందుకు జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్న కాంటీన్, 34వ రోజు పామూరు మండలం రావి గుంటపల్లికి చెందిన శ్రీమతి శ్రీ వంకదారి వెంకటేశ్వర్లు, శైలజ కుమారుడు శివ రాకేష్ జన్మదిన సందర్భంగా భాగస్తులు అయినందుకు ధన్యవాదాలు



మన గూడూరు - మన సునీల్, ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర 5వ రోజు పర్యటనలో భాగంగా జానకిరాం పేట నందు పర్యటిస్తున్న మాజీ శాసనసభ్యులు, పాశిం సునీల్ కుమార్



కొనకనమిట్ల మండలంలోని వద్దిమడుగు గ్రామంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పర్యటించారు. వచ్చేనెల 13న జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులతో, నాయకులతో మరియు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యొక్క గెలుపు విశిష్టతను వివరించారు. సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న ఆళ్లచెరువు వెంకటేశ్వర్లుని పరామర్శించారు.



కొనకనమిట్ల మండలంలోని వాగమడుగు గ్రామంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పర్యటించారు. వచ్చేనెల 13న జరగనున్న తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీ సభ్యులతో, నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యొక్క గెలుపు విశిష్టతను వివరించారు. సమావేశంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



జగన్ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారు. అడ్డదిడ్డమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని నాశనం చేశాడు. ఈ సారి టీడిపి అధికారంలోకి రావడం ఖాయం.

– పరిటాల శ్రీరామ్, టిడిపి ధర్మవరం ఇన్‌ఛార్జి



### ఇంటింటికి టిడిపి ప్రచారం

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డి అదేశాలమేరకు ఈ రోజు చింతకొమ్మదిన్నె మండలం లోని కే. ఓబులంపల్లి లో గ్రామంలో "ఇదేం ఖర్మ మన రాష్టానికి "కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగారు. ఇచ్చిన ఫామ్ లు ఫిలప్ చేస్తూ,వారి ఫోన్ నుండి మిస్డ్ కాల్ చేస్తు, కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,వీరయ్య,.వేల్పుల నడిపి సుబ్బారాయుడు, నాగ మల్లయ్య అయ్యవారు రెడ్డి, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు

### కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలి

ఈ రోజు మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. కంచర్ల శ్రీకాంత్ ని నియోజకవర్గ పట్టభద్రులు వారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరించిన మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ గారు, మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశస్వి రాజ్ గారు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



### జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

ఉరవకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైఎస్ వివేకా హత్యకేసులో పాత్రధారులు, సూత్రధారులు ఎవరు అనే వివరాలతో " జగనాసుర రక్త చరిత్ర" అన్న పుస్తకాన్ని విడుదల చేసిన... మండల కన్వీనర్లు విజయభాస్కర్, వెంకటేష్, దేవినేని పురుషోత్తం, గోవిందు, వేల్పుల శ్రీనివాసులు, తిమ్మప్ప, పార్యం కేశవ, రాంబాబు, ఇంద్రవతి వెంకటేష్, ఎర్రిస్వామి, రాజేష్, వరప్రసాద్, సుంకన్న, సిద్ధప్ప, రహంతుల్లా, సుధాకర్, రామంజి, రమేష్, ప్రసాద్, సుదర్శన్, సన్న, శమ్ము, పామిడినూర్, పురుషోత్తం, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తిరుపతి జిల్లా, పిచ్చాటూరు మండలం లో లోకేశ్‌తో కర్నూల్ జిల్లా లక్కీ 2 బ్రదర్స్ టిడిపి సీనియర్ నాయకులు పి. జి. రాంపుల్లయ్య యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పి.జి. నరసింహులు యాదవ్ పాల్గొన్నారు.



### జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లు విడుదల

వివేక క్రూర హత్యలో సూత్రధారులను ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా కఠినంగా శిక్షించాలని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య 2019లో జరిగే నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని పేర్కొన్నారు. విచ్చలవిడిగా గంజాయి, మాదక ద్రవ్యాలు, సరఫరా అవుతున్నాయని, దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న దానికి మూలాలు ఆంధ్రప్రదేశ్లో కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## వ్యవసాయానికి 9 గంటలు పగటి పూట విద్యుత్ ఇవ్వండి

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి**



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం విద్యుత్ భవనంలో విద్యుత్ లోక్ అదాలత్ లో భాగంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయ చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి అధికారులకు వినతిపత్రం అందజేసారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వేసవి రాకముందే విద్యుత్ సమస్యలు అధికమయ్యాయని ప్రభుత్వం మాత్రం వ్యవసాయానికి 9 గంటలు పగటిపూటే ఇస్తామని మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం 7 గంటలు కూడా ఇవ్వకపోగా అది కూడా అర్ధరాత్రి సమయంలో ఇస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కనెక్షన్ల మంజూరు, అలాగే కొత్త ట్రాన్స్ఫార్మర్ ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప రైతులు అడిగితే ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు ఇతర సామాగ్రి, విద్యుత్ స్తంభాలు లేవంటూ నానబెడుతున్నారని సామాగ్రి అంతా గోడౌన్లలో తుప్పు పడుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కుందుర్పి మండలంలో కొన్నిచోట్ల 11 కెవి వైర్లు మార్పు చేస్తామని అధికారులు చెప్పి ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్నా వాటిని మార్చకపోవడంతో పదేపదే జంపర్లు ఎగిరిపోవడంతో విద్యుత్ సమస్య అధికమై వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో కాలి పోయాయని అధికారులకు చెప్పిన ఏ మాత్రం పట్టించుకోకుండా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు .

## ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలి



ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ముఖ్యమంత్రి జగన్ కడప జిల్లాలో బహిరంగ సభ నిర్వహించినందుకు ఆయనపై ఉన్నతాధికారులు వెంటనే కేసు నమోదు చేయాలని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మూడు నెలల నుంచి చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం లో భాగంగా తాము కుందుర్పి మండలం లో నిర్వహిస్తే తనతో పాటు 19 మందిపై కేసు నమోదు చేశారని ఇదే నిబంధన ముఖ్యమంత్రి గారికి కూడా వర్తిస్తుంది కదా అని ఉమామహేశ్వర నాయుడు ప్రశ్నించారు.

## యువత మేల్కొనాలి

లక్షలమంది యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ అని యువత ఇప్పటికైనా గుర్తించాలని పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. కోవూరు మండల సమీక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తూర్పు రాయలసీమ శాసన మండలి సభ్యులు గా కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించండి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు యువత మీద ఉంది యువత భవిత ప్రశ్నార్థకం చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారు అని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను మరింత సమర్థంతంగా నడిపిస్తాం వెట్టి చాకిరి చేయించకుండా గౌరవంగా వారిని మరింత ఆనందంగా పని చేసేలా కావలసిన సంస్కరణలు అమలు చేస్తామని తెలిపారు. పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కోవూరు మండలంలో గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు శాసన సభ్యులు గా కోట్ల రూపాయలు నిధులతో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ గారి మృతి బాధాకరం. వారికి నివాళులు అర్పిస్తున్నాను. పదవులకే వన్నె తెచ్చారు కుతూహలమ్మ గారు. కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.
– నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

## కుతూహలమ్మ మృతి బాధాకరం చంద్రబాబు నాయుడు



మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ అకాల మరణం బాధాకరం. జెడ్పీ ఛైర్ పర్సన్ గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ వంటి ఉన్నత పదవులు అధిరోహించి మహిళల అభ్యుదయాన్ని చాటి చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం. గంగాధర నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధిలో ఆమె ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయారు. కుతూహలమ్మ మృతికి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కలిగించాలని కోరుకుంటున్నాం.

## ఆర్టీసి బస్సు ఎక్కిన నారా లోకేష్

సత్యవేడు నియోజకవర్గం పిచ్చాటూరు మండల కేంద్రంలో నారా లోకేష్ ఆర్టీసి బస్సు ఎక్కారు. ఛార్జీలు పెంచి విపరీతంగా భారం పెంచారని ప్రయాణికులు లోకేష్ కి చెప్పారు. ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత సిబ్బంది పడుతున్న ఇబ్బందులు గురించి కండక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. వైసీపి ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి వారు ప్రయాణించే ఆర్టీసి ఛార్జీలను మూడు సార్లు పెంచిందని తెలిపారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి



జిల్లాలో పర్యటించనున్న టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన కాకినాడలో మాట్లాడుతూ జగ్గంపేట, పెద్దాపురం, అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన సాగుతుందన్నారు. జిల్లాలో వివిధ వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు చంద్రబాబు పర్యటిస్తున్నారని ఆయన తెలిపారు.

## చంద్రబాబు పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించిన నేతలు

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనపర్తి లో ఈ నెల 17న పర్యటించనున్న నేపథ్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు టిడిపి శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను పంచి సభకు రావాలని ఆహ్వానిస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం అనపర్తి మెయిన్ రోడ్ లో చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ప్రదేశాన్ని, ఏర్పాట్లను టిడిపి నేతలు, చంద్రబాబు రూట్ మ్యాప్ పరిశీలకులు గంట గౌతమ్ పరుచూరి ప్రసాద్, లలిత్ కుమార్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తో కలిసి పరిశీలించారు. చంద్రబాబు రోడ్ షో రూట్ మ్యాప్ ను, బహిరంగ సభా ప్రదేశాన్ని పరిశీలించి పలు అంశాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి కుతూహలమ్మ కన్నుమూత



మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ (74) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కుతూహలమ్మ బుధవారం ఉదయం తిరుపతి నగరంలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. 1949 జూన్ 1న ప్రకాశం జిల్లా కందుకూరులో గుమ్మడి కుతూహలమ్మ జన్మించారు. కుతూహలమ్మ 1979లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. చిత్తూరు జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేశారు. 1980-85 మధ్య చిత్తూరు జడ్పీ ఛైర్‌పర్సన్‌గా విధులు నిర్వహించారు. 1985లో వేపంజేరి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1991-93 మధ్యలో ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా కుతూహలమ్మ పనిచేశారు. 2007-2009 మధ్య అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ సేవలందించారు. 2014లో కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. కుతూహలమ్మ 2021 వరకు టీడీపీలో ఉన్నారు.. ఆ తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆమె మరణంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీతో పాటూ వివిధ పార్టీల నేతలు సంతాపం తెలియజేశారు.

## జగనాసుర రక్తచరిత్ర పుస్తక ఆవిష్కరణ

బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్ వి ఎస్ కె కె రంగా రావు (బేబినాయన) ఆదేశాలు మేరకు బుధవారం బొబ్బిలి కోటలో మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు వివేకానంద రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ "జగనాసుర రక్తచరిత్ర" అనే పుస్తకాన్ని బొబ్బిలి నియోజకవర్గ స్థాయిలో గల ముఖ్య నాయకుల చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ నాయకులు మాట్లాడుతూ వివేకానందరెడ్డి దారుణమైన హత్య కేసులో సూత్రదారులు ఎంత పెద్ద స్థాయిలో ఉన్నవారైనా సరే శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈనేపథ్యంలో వాస్తవాలతో కూడినటువంటి "జగనాసుర రక్తచరిత్ర" అనే పుస్తకాన్ని ప్రజలకోసం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం శ్రీ సంసేవలాల్ మహారాజ్



గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంసేవలాల్ మహారాజ్ 284వ జయంతి సందర్భంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, నక్కా ఆనంద బాబు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, దారు నాయక్, దొన్ను దొర తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని ఆకాంక్షించారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి అన్ని ముఖ్యమైనవి. సేవాలాల్ మహారాజ్ గిరిజనుల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు.

# నందిగామ ఆర్డీవో కార్యాలయం ఎదుట టిడిపి ధర్నా



నందిగామ పట్టణంలో గల ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించింది.
ఈ ధర్నా కార్యక్రమానికి నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నాయకత్వం వహించారు.
ఆరుకాలం కష్టించి పండించిన, పంట ధాన్యం డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి చాలా కాలమైనా ఇంతవరకు నగదు చెల్లించకపోవడం ఏంటని ఆమె ప్రశ్నించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు

## సీఈవోకు ఫిర్యాదు చేసిన టిడిపి బృందం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్-సీఈవో) ముకేష్ కుమార్ మీనాను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు,ఆలపాటి రాజేంద్రప్రసాద్, శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, బుచ్చి రామ్ ప్రసాద్, పిల్లి మాణిక్యరావు, లాయర్ పారా కిషోర్ కలిసి ఏపీలో జరగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల అవకతవకలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ ఓటర్లను ప్రలోభ పెట్టడంతో పాటు ఓట్లనే తారుమారు చేస్తుందని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1939



తరుణ్ దాస్ జన్మదినం. భారతీయ పారిశ్రామికవేత్త, రచయిత, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీకి మాజీ చీఫ్ మెంటార్.




గురువారం, 16 ఫిబ్రవరి 2023







## అధికార దాహం స్వార్థ చింతన

రాజకీయాలలో అధికారమే పరమావధి. దానిని దక్కించుకోవడానికి, దక్కిన తర్వాత నిలబెట్టుకోవడానికి ఎటువంటి అఘాయిత్యాలకైనా తెగిస్తారు. దీని ఉదాహరణగా చరిత్రలో ఎన్నో సంఘటనలు మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వర్తమాన రాజకీయాల్లో సైతం ఇందుకు చాలానే ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుకోవాలి. తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అడ్డదారుల తొక్కి తరతరాలు కావాల్సినంత సంపాదించుకొని కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈ కేసుల్లో జైలు జీవితం గడిపిన జగన్ బెయిలు పై బయటకు వచ్చినా సిబిఐ, ఈడీ కత్తులు ఇంకా వేలాడుతూనే ఉన్నాయి. జగన్ ఎంతటి మొండి వాడో , శాడిస్టో అంతకంటే ఎక్కువగా అధికార మదాన్ని నెత్తికి ఎక్కించుకున్న వ్యక్తి. అధికారాన్ని కాపాడుకోవడానికి ఎంతటికైనా తెగిస్తాడన్నది ముమ్మాటికీ నిజం. ఇందులో మన అనే పదానికి ఆస్కారమే లేదు. తల్లి, చెల్లి, బాబాయ్ వంటి బంధుత్వాలు ఏమాత్రం ఆయనకు గుర్తుకు రావు. జగన్ పై ఉన్న కేసుల్లో భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. జరగరానిది జరిగి మళ్ళీ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోనన్న అనుమానంతో జగన్ తన తల్లిని, చెల్లిని దూరంగా పెట్టాడు. తన భార్య భారతి మాత్రమే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే విధంగా మార్గం సుగమం చేసుకున్నాడు. ఎలా జరిగిందో ఏమిటో తెలియదు గానీ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యతో తండ్రి తరఫున నుంచి ముఖ్యమంత్రి పదవికి ఎటువంటి పోటీ లేకుండా పోయింది. తండ్రి రాజశేఖర్ రెడ్డి హితులను, అభిమానులను, శ్రేయోభిలాషులను పక్కకు తప్పించేసాడు జగన్. భవిష్యత్తులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎటువంటి తిరుగుబాటు రాకుండా వాళ్లందర్నీ అనగదొక్కేశాడు. జీతగాళ్ల మాదిరిగా పనిచేసే వాళ్ళను మాత్రం తనతో అట్టి పెట్టుకున్నాడు. సోనియాగాంధీపై తిరుగుబాటు చేసి సొంత పార్టీ ఏర్పాటు చేసినప్పుడు విమర్శించిన వాళ్లను దూరంగా నెట్టేసాడు. తన కష్టాల్లో ఉన్నప్పుడు, జైలు జీవితం గడిపినప్పుడు తోడుగా ఉన్న వాళ్లను మర్చిపోయినట్టు నటిస్తూ దూరంగా జరిగిపోయాడు. రాజకీయాల్లో ఉచ్చ, నీచాలు నీతి నియమాలు ఉండవని జగన్ నిరూపించాడు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో స్నేహంగా ఉన్నట్టు జగన్ నటిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నాడు. అయితే ఎంత కాలంలో నటించగలడో తెలీదు. జగన్ ఏమాత్రం తోకజాడించినా బిజెపి కేంద్ర నాయకత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తి లేదు. బిజెపి ప్రస్తుత అనుసరిస్తున్న వివరాలు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. జగన్ ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్ళేది రాష్ట్ర ప్రయోజనాలు కాదన్నది అందరికీ తెలుసు. తనపై ఉన్న కేసుల తుట్టెను కేంద్రం కదల్చకుండా జాగ్రత్త పడటానికి జగన్ ఢిల్లీ యాత్రల ప్రధాన ఉద్దేశం అనేది నిర్వివాద అంశం. కానీ తాను రాష్ట్రాభివృద్ధికి నిధుల అడగడానికి ఢిల్లీ వెడుతున్నట్లు ఇక్కడ ప్రచారం.

## 'సుపరిపాలన'తో అద్భుతాలు సృష్టించిన చంద్రబాబు




శ్రీనివాస ప్రసాద్

ప్రభుత్వ విధానాలు, వ్యవహారాలను నిర్వహించటమే పరిపాలన. ప్రజోపయోగకర విధానాలు రూపొందించి అమలుజరపటం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనం. తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబునాయుడు పరిపాలనా సామర్థ్యం ఒక ప్రామాణికంగా నిలిచింది. అందుబాటులో వున్న వనరులను సమర్థంగా వాడుకుంటూ దేశంలోనే ఒక ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టారు. సంస్కరణలకు మానవీయ కోణాన్ని జోడించి చంద్రబాబు పాలించిన తీరు మేధావులను సైతం అబ్బురపరచింది. రాజకీయాలను ఎన్నికలవరకే పరిమితం చేసి, తర్వాత పాలనపై దృష్టి కేంద్రీకరించటం వల్లనే చంద్రబాబు ఎన్నో అద్భుతాలు సాధించగలిగారు. దేశానికి 'సుపరిపాలన' అనే భావనను తొలిసారిగా పరిచయం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ఇప్పుడా భావన దేశమంతా అనుసరించటమేగాక, విశ్వమంతా వ్యాప్తి చెందింది. మానవవనరులు, సాంకేతిక పరిజ్ఞానం, సమాచార వ్యవస్థ, ఎలెక్ట్రానిక్ మీడియా లను ఒకదానితో ఒకటి అనుసంధానం గావించటం ద్వారా చంద్రబాబు సుపరిపాలన నమూనాను దేశానికి చూపించగలిగారు. ఎప్పటికప్పుడు అందుబాటులోకి వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకోవటంలో చంద్రబాబు అందరికంటే ముందుండేవారు. మార్కెట్ ఇంటెలిజెన్స్, పౌరసేవల కంప్యూటరీకరణ, టెలీమెడిసిన్, టెలీ ఎడ్యుకేషన్ వంటి వాటిని సామాన్యులకు చేరువ చేసి వాటి ద్వారా మంచి ఫలితాలు సాధించారు. కాల్ సెంటర్ ల ఏర్పాటు ద్వారా సమాచార వ్యవస్థను ఏ విధంగా వినియోగించుకోవచ్చో ఆచరణలో చూపారు. ఎలెక్ట్రానిక్ మీడియా ను ఉపయోగించుకొని 'మీకోసం' వంటి కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులలో బాధ్యత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రతి స్థాయిలోనూ సిటిజెన్ ఛార్టర్ ఏర్పాటు చేసి, ప్రజాసమస్యల పరిష్కారానికి నిర్దిష్ట కాలవ్యవధి నిర్దేశించారు. టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ద్వారా ప్రతి పౌర సేవలను ప్రజల ముంగిటకు చేర్చారు. అవినీతిని అరికట్టడంలో భాగంగా పలు నూతన చట్టాలకు రూపకల్పన చేశారు. అవినీతి అధికారుల ఆస్తుల స్వాధీనం బిల్లు, పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ లో పారదర్శకత బిల్లు, పెర్ఫార్మెన్స్ అకౌంటబిలిటీ బిల్లుతో పాటు ఈ ప్రొక్యూర్మెంట్, టెండరు సంస్కరణలు వంటివి వాటిలో ముఖ్యమైనవి. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే నైపుణ్యాన్ని అభివృద్ధి పరచుకోవాలి. అందుకోసం సుపరిపాలన అవసరమవుతుంది అని చంద్రబాబు భావించారు. సంస్కరణల కారణంగా వనరులను సమర్థంగా వినియోగించుకోడానికి వీలు కలుగుతుంది. వనరులను సమర్థంగా వినియోగించుకోవడం వల్ల బలహీన వర్గాలకు మౌలిక సదుపాయాల కల్పన, జీవన ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన ఎక్కువ నిధులు అందుబాటులోకి వచ్చేందుకు ఆస్కారం ఏర్పడింది. ఈ కారణంగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం మూడుపూవులు, ఆరుకాయలుగా విరాజిల్లింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అధికారంలోకి రాగానే అమరావతిని అటకెక్కించారు. మూడు రాజధానుల పేరిట మూడుముక్కలాట ఆడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. నేడు మూడు రాజధానులు మిస్ కమ్యూనికేషనా? పజలకు ఏం సమాధానం చెప్తారు?- దేవినేని ఉమామహేశ్వరరావు

## వివేకాహత్యతో టీడీపీకి ఏం లబ్ధి కలిగింది నాని : అప్పలనాయుడు.



వివేకా హత్యతో చంద్రబాబుకి, టీడీపీకి ఏంలాభమో కొడాలి నాని సమాధానం చెప్పాలని టిడిపి నేత బండారు అప్పలనాయుడు ప్రశ్నించారు. ఆయన విలేకురులతో మాట్లాడుతూ కొడాలి నానికి ప్రశ్నల వర్షం కురింపించారు. "ఇటీవల జగన్‌ను కలిసిన కొడాలినాని కొన్నినిజాలు మాట్లాడాడు. వివేకా చనిపోతే జగన్‌కు వచ్చే లాభమేమిటని నానీ మాట్లాడాడు. వివేకానందరెడ్డిని చంపడానికి ప్లాన్ చేసి, సుపారీ ఇచ్చింది ఎవరు? చంపాక శవాన్ని బాత్రూమ్ నుంచి బెడ్ రూమ్‌లోకి మార్చి, డ్రస్సింగ్ చేసింది ఎవరు? శవానికి కుట్లు వేయించింది ఎవరు? గుండెపోటు అని ప్రచారంచేసింది ఎవరు? శవాన్ని పెట్టడానికి ఐస్ బాక్స్ తెప్పించి, దాని పక్కన కూర్చొని ఏడుస్తున్నట్టు నటించింది ఎవరు? తరవాత సీబీఐ విచారణ కావాలని గవర్నర్‌ని కలిసింది ఎవరు? హైకోర్టులో ఛార్జ్ షీట్ వేసింది ఎవరు? తరువాత దాన్ని వెనక్కు తీసుకుంది ఎవరు... ఇలా అనేకప్రశ్నలకు నాని సమాధానం చెప్పగలడా? అని సూటిగా ప్రశ్నించారు. నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో దుష్ప్రచారం చేయించి, ఎన్నికల్లో లబ్ధి పొందింది ఎవరో కొడాలికి తెలియదా? వివేకాహత్యపై దుష్ప్రచారాలతో గతంలో పుస్తకం వేసింది ఎవరు? ఆ పుస్తకాలతో ఆనాడు జగన్ చలికాచుకున్నాడా నాని? గతంలో చంద్రబాబుని వివేకాహ త్యకేసు విచారణని సీబీఐకి ఎందుకు ఇవ్వవని ప్రశ్నించిన జగన్, తాను ముఖ్యమం త్రి అయ్యాక కేసువిచారణ చేస్తున్న సీబీఐ అధికారుల్ని ఎందుకు అడ్డుకున్నాడో చెప్పాలని అన్నారు. లోకేశ్ పాదయాత్రలో బాబాయ్‌ని చంపింది ఎవరని అడిగితే ప్రజలంతా ముక్తకంఠంతో అబ్బాయ్ అనిచెప్పున్నారు. కొడా లి నాని, వైసీపీనేతలు, మంత్రులు ఇప్పటికైనా శవరాజకీయాలు చేయడం మానుకుం టే వారికే మంచిదని హెచ్చరించారు.

## దళిత,మైనార్టీలను బలితీసుకుంటున్న జగన్ : ఎం.ఎం.కొండయ్య



ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను జగన్ బలి తీసుకుంటున్నారని టిడిపి నేత కొండయ్య ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ "2019లో జగన్ ముఖ్యమంత్రి అయినప్పటినుంచి పథకం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలపై దాడులు చేయిస్తున్నారన్నారు. ఆయావర్గాల వారంతా తనకుచుట్టాలని చెప్పుకునే జగన్, తన ప్రభుత్వంలో బలైన ఆయా వర్గాల కుటుంబాలకు ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. దళిత, గిరిజనులకు చంద్రబాబునాయుడు అమలు చేసిన పథకాల్ని జగన్ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు. అదేనా ఆయనకు వారితో ఉన్న బంధుత్వం? అమరావతిలో చంద్రబాబు నిర్మింపతల పెట్టిన అంబేద్కర్ స్మృతివనం పనుల్ని ఎందుకు ఆపేశావు జగన్? దళితులకు సబ్ ప్లాన్ అమలుచేయకుండా, ఆ నిధుల్ని సొంత అవసరాలకు వాడుకోవడమేనా వారితో నీకున్న చుట్టరికం జగన్? ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సోదరులకు జగన్ రూపాయి అయినా స్వయం ఉపాధి రుణం ఇచ్చారా? ప్రశ్నించేవారిని భయపెడుతూ, మభ్యపెడుతూ పబ్బం గడుపు కోవాలని జగన్ చూస్తున్నారన్నారు. ఇప్పుడు ఆయన హడావుడిగా అమలు చేస్తున్న విదేశీ విద్యాదీవెన, సామాజిక పింఛన్ పథకాల్ని ప్రజలు ఆమోదించే స్థితిలోలేరన్నారు. కరెంట్ బిల్లు ఎక్కువవచ్చిందని, నాలుగుచక్రాల వాహనం ఉందని, పెద్ద ఇల్లు ఉందని, నెలకు రూ.10వేల జీతం వస్తుందని పిచ్చిపిచ్చి కారణాలతో సామాజికపింఛన్లు తొలగిస్తున్న జగన్, తరువాత వాటిపై ఎలాంటి సమీక్ష చేయడంలేదన్నారు. లోకేశ్ పాదయాత్రద్వారా జగన్ అరాచకాలు ప్రజల్లోకి వెళ్తున్నాయి. పెద్దఎత్తున ప్రజలు లోకేశ్ యాత్రకు తరలివచ్చి, జగన్ మోసాలను, అబద్ధాలను నిరసిస్తూ గళమెత్తు తున్నారు. నవరత్నాలే తనను గెలిపిస్తాయని జగన్ నమ్ముతున్నాడు. భవిష్యత్‌లో ప్రజలముందు జగన్ దోషిగా నిలబడక తప్పదని హెచ్చరించారు.

## యువగళంపై షరతులు యువతకు గొడ్డలిపెట్టు: కాల్వ



యువనాయకుడు నారా లోకేశ్ చేస్తున్న యువగళం పాదయాత్ర ప్రభుత్వం విధిస్తున్న షరతులు యువతకు గొడ్డలిపెట్టులాంటివని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. సత్యవీడులో ఆయన విలేకురులతో మాట్లాడుతూ చరిత్రలో నిలిచేపోయే విధంగా నారా లోకేష్ పాదయాత్ర సాగుతుందన్నారు. పాదయాత్ర తొలి రోజునే ప్రభుత్వం ఓటమి భయంతో అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. రాజ్యాంగబద్ధంగా నడువాల్సిన పోలీసులు జగన్, సజ్జల రామకృష్ణరెడ్డి కనుసన్నలతో పదేపదే పాదయాత్రను అడ్డుకోవడం బాధకరమన్నారు. లోకేశ్ పాదయాత్ర చేస్తుంటే జగన్‌కు ఓటమి భయం ప్రతక్షణం వెంటాడుతుందని విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ పాదయాత్రకు ప్రభుత్వం సహకరించిందని గుర్తు చేశారు. ఆర్డీవో స్థాయి నుంచి డీఎస్పీ వరకు పాదయాత్ర సక్రమంగా సాగటానికి ఏర్పాట్లు చేశారన్నారు. లోకేశ్ యాత్ర అడుగడుగునా ఆంక్షలు విధించడం కేంద్రం కూడా చూస్తుండటం సబబు కాదన్నారు. జగన్ అండ్ కో నమ్మి ఓట్లు వేసిన ప్రజలను నట్టేటా ముంచుతున్నారని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను అధోగతి చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు సీఎం అయిఉంటే ఏపీకి మంచి రాజధాని వచ్చేదన్నారు. జగన్ పాలనలో రాయలసీమ భవిష్యత్ అంధకారంగా మారిందన్నారు. ప్రతిపక్ష నేతల పాదయాత్ర అడ్డుకోవడం మంటే పిరికి ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడైనా ఉన్నారా అని సూటిగా ప్రశ్నించారు. జగన్‌కు రాజకీయంగా సమాధికట్టే రోజు త్వరంలో ఉందని హెచ్చరించారు.

## వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది: యనమల



వైసీపీ ప్రభుత్వానికి వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేదు. పార్లమెంటుపై గానీ, రాజ్యాంగంపై గానీ విలువ లేదని టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా మూడు రాజధానులు బిల్లు తీసుకొచ్చింది. ఇది విభజన చట్టానికి పూర్తి వ్యతిరేకం. విభజన చట్టంలో ఒకే రాజధాని అని చాలా స్పష్టంగా పేర్కొన్న వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు బిల్లు తీసుకొచ్చింది. రాష్ట్ర రాజధానిపై ఒక్కో మంత్రి ఒక్కో విధంగా మాట్లాడుతున్నారు. ఒక మంత్రి ఒకే రాజధాని, అది విశాఖపట్నం అంటున్నారు. మరో మంత్రి మూడు రాజధానులు అంటారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి పదేపదే తప్పులు చేస్తూ పోతున్నారు. మంత్రులు అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అప్పులపై, అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసి బహిరంగ చర్చకు రావాలని రెండు సార్లు పిలిచినా వైసీపీ నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. ఈ నాలుగేళ్లలో ఎన్నికోట్లు వేస్ అండ్ మీన్స్ ద్వారా తీసుకొచ్చారు. ఎన్ని రోజులకు ఓడీకి వెళ్లారు. స్పెషల్ డ్రాయింగ్ అలవెన్సు ద్వారా ఎంత తీసుకున్నారో సి.ఎం.ఓ చెప్పగలరా?అని ప్రశ్నించారు. రెవెన్యూ డెఫిసిట్, ఫిజికల్ డిఫెసిట్ విపరీతంగా పెరిగిపోయాయి. 2014 లో రాష్ట్రానికి ఇబ్బందులు లేకపోవని ప్రభుత్వ అధికారులు మాట్లాడటం విడ్డూరం. విభజన నాటికి రాష్ట్ర రెవెన్యూ లోటు 2.62 శాతంగా ఉంది. దాన్ని 2018-19 నాటికి 1.61 శాతంకు టిడిపి తగ్గించింది. అది ఇప్పుడు 3.60 కు పెరిగింది. 2018 లో రూ.16 వేల కోట్లు ఉన్న రెవెన్యూ లోటు నేడు రూ.40 వేల కోట్లకు ఎందుకు పెరిగింది? 2018 నాటికి ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ రూ.2.5 లక్షల కోట్లు ఉంటే ఈ మూడేళ్లలో అవి. 4.42 లక్షల కోట్లకు ఎందుకు పెరిగాయి? ఇది రెండింతలు పెరగలేదా? 2018-19 లో 27.59 ఉన్న స్థూల ఆదాయంలో అప్పుల శాతం నేడు 39.43 శాతంకు ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు.

## అలా చెప్పడం నిజంగా సిగ్గుచేటు: జీవిరెడ్డి



రాష్ట్రప్రభుత్వ అప్పులు, ఆర్థికపరిస్థితిపై ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి దువ్వూరి కృష్ణ పొంతనలేకుండా రెండునాల్కల ధోరణితో మాట్లాడాటం సిగ్గుచేటని జీవిరెడ్డి అన్నారు. టీడీపీప్రభుత్వం చేసిన అప్పుల్లో కార్పొరేషన్లు, బ్యాంకులరుణాలు, గ్యారంటీ-నాన్ గ్యారంటీ రుణాలు అన్నీకలిపిన జగన్ సర్కార్, తానుచేసిన అప్పుల్లోమాత్రం కేవలం ఆర్బీఐ అనుమతితో చేసిన అప్పుల్నే ఎలా చూపు తుందని టీడీపీ జాతీయఅధికారప్రతినిధి జీ.వీ.రెడ్డి ప్రశ్నించారు. జూమ్ ద్వారా బుధవారం విలేకరులతో మాట్లాడిన ఆయన జగన్ మంత్రులు, ప్రభుత్వా ధికారులు రాష్ట్రఅప్పు రూ.10లక్షలకోట్లకు పైగా ఉందన్న పచ్చినిజాన్ని కప్పిపెట్టి, టీడీపీపై, చంద్రబాబుపై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకకార్యదర్శి దువ్వూరికృష్ణ నిన్న అప్పులపై ప్రతిపక్షాలను విమర్శిస్తూ, రెండునాల్కల ధోరణితో మాట్లాడారన్నారు. ఏపీఅప్పులు గతప్రభుత్వలో ఎంతో...ఇప్పుడు ఎంతో ఆయనకు తెలియదా? తెలియకుండానే ఆర్థికవ్యవహారాలు, అప్పులపై మీడియాముందు కట్టుకథలు అల్లాడా? దేశమంతా అప్పులు పెరిగాయి... రాష్ట్రంలో అప్పులు చాలాతక్కువేనని ఆయన చెప్పడం నిజంగా సిగ్గుచేటు అన్నారు. టీడీపీప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుని, జగన్ ప్రభుత్వం మూడేళ్లలోచేసిన అప్పుతో ఎలా పోలుస్తుందని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వం, గతంలో టీడీపీ ప్రభుత్వంచేసిన అప్పులపై ఎలాగైతే శ్వేతపత్రం విడుదలచేసిందో, అదేవిధంగా తాముచేసిన అప్పులపై ఎందుకు శ్వేతపత్రం విడుదల చేయరని నిలదీశారు. రాష్ట్ర అప్పులపై ప్రభుత్వం నుంచి ఎవరైనా, ఎప్పుడైనా బహిరంగచర్చకు రావొచ్చని టీడీపీ సవాల్ చేస్తుంటే ఎందుకు స్పందించరు? అప్పులకింద కేవలం ఆర్బీఐ రుణాలనే చెబితే ఎలా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వకార్పొరేషన్లు, బ్యాంకులనుంచి తీసుకున్న రుణాలు, పెండింగ్ బిల్లులు, గ్యారంటీ, నాన్ గ్యారంటీ రుణాలన్నీ అప్పులకిందే వస్తాయి. సాక్షిమీడియా కేవలం ఆర్బీఐ ద్వారా చేసిన అప్పులే ప్రభుత్వ అప్పులుగా చూపుతూ, తప్పుడుప్రచారం చేస్తోందన్నారు. ప్రభుత్వానికి ఆర్థికఇబ్బందులు లేకుంటే సకాలంలో జీతాలు ఎందుకు ఇవ్వడంలేదు? డీఏలు, టీఏలు, పింఛన్లు ఎందుకు ఇవ్వడంలేదు? సీ.పీ.ఎస్ ఎందుకు రద్దుచేయడంలేదని ప్రశ్నించారు.



ఒక వ్యక్తి లేదా ఒక సమూహం యొక్క ఆలోచన దేశాన్ని విచ్ఛిన్నం చేయదు. అనేక రకాల ఆలోచనలు, వ్యవస్థలతోనే ఒక దేశం అభివృద్ధి చెందుతుంది. జమిలి ఎన్నికల వల్ల ఓటర్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని గతంలో ప్రధాని అన్నారు.

- మోహన్ భగవత్ ,ఆర్ఎస్ఎస్ చీఫ్

# ఏ కేసులో అరెస్టంటున్నారు? ఫడ్నవీస్‌పై సామ్నా ఫైర్



రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయడం, వారి కుటుంబ సభ్యులను వేధించే సందర్భాలు మహారాష్ట్ర రాజకీయ సంస్కృతి ఎన్నడూ చూడలేదని మరాఠీ ప్రచురణ పేర్కొంది. 2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత, ముఖ్యమంత్రి పదవిని పంచుకునే అంశంపై మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో బంధాన్ని తెంచుకుంది. గత మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) ప్రభుత్వం తనను జైలులో పెట్టడానికి ప్రయత్నించిం దని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ చేసిన వాదనపై శివసేన (యుబిటి) బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ కేసులో ఉన్నారని ఆయన అరెస్టంటున్నారని ప్రశ్నించింది. ఫడ్నవీస్ కు మద్దతు ఇవ్వాలని ఐపీఎస్ అధికారులు ఎంవీఏ శాసనసభ్యులను బెదిరించారని, వారి ఫోన్లను ట్యాప్ చేయడం ద్వారా వారిపై నిఘా పెట్టారని సేన మౌత్‌పీస్ 'సామ్నా' సంపాదకీయం పేర్కొంది. అలాంటి "చట్టవిరుద్ధమైన" ఫోన్ ట్యాపింగ్ నేరమా కాదా అని ఫడ్నవీస్ వివరించాలని సామ్నా కోరింది. రాజకీయ ప్రత్యర్థులను అరెస్టు చేయడం, వారి కుటుంబ సభ్యులను వేధించే సందర్భాలు మహారాష్ట్ర రాజకీయ సంస్కృతి ఎన్నడూ చూడలేదని పేర్కొంది. ఫడ్నవీస్ ప్రకటనను శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ కూడా ఖండించింది. థాకరే తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టు కుని రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఏక్‌నాథ్ షిండే, ఇతర 39 మంది శాసనసభ్యులు సేన నాయకత్వంపై తిరుగుబాటు చేయడంతో ఉద్ధవ్ ప్రభుత్వం గత ఏడాది జూన్‌లో కూలిపోయింది. జూన్ 30న షిండే ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకుడు ఫడ్నవీస్ ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఫడ్నవీస్ ఇటీవల మాట్లాడుతూ, గత ప్రభుత్వం తనను జైలులో పెట్టాలని అప్పటి ముంబై పోలీసు కమిషనర్ సంజయ్ పాండేకి టార్గెట్ పెట్టిందని, అయితే తాను ఏ తప్పూ చేయనందున వారి కల నిజంకాలేదన్నారు. దీనిపై బుధవారం సామ్నా సంపాదకీయం స్పందిస్తూ,. "అరెస్ట్ అవుతామని ఫడ్నవీస్ ఎందుకు భయపడుతున్నారు?" అని ప్రశ్నించింది.

## ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి




వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రధాన పంటల ఉత్పత్తికి సంబంధించి రెండో ముందస్తు అంచనాను మంగళవారం విడుదల చేసింది. 2022-24లో బియ్యం, గోధుమలు మరియు మొక్కజొన్న పప్పు దినుసులు, శెనగలు, శీతాకాలపు పంట ఆవాలు, చెరకు వంటి వాటితో పాటు 2022-24లో రికార్డు స్థాయిలో 3235.54 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తిని కేంద్రం అంచనా వేస్తోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తల కృషి, ప్రభుత్వ విధానాల వల్లనే ఉత్పత్తి పెరిగిందన్నారు. రాబోయే సంవత్సరాల్లో ముతక ధాన్యాలు/పోషక ధాన్యాల ఉత్పత్తి,. వినియోగంలో మరింత పెరుగుదల ఉంటుందని శ్రీ తోమర్ తెలిపారు. బియ్యం ఉత్పత్తి 1308.37 లక్షల టన్నులుగా అంచనా ఉంది, ఇది లక్ష్యం కంటే మూడు లక్షల టన్నులకు పైగా పెరుగుదల. 2021-22లో ఉత్పత్తి కంటే దాదాపు 14 లక్షల టన్నులు ఎక్కువ.

# బీబీసీలో కొనసాగుతున్న ఐటీ సర్వేలు

బీబీసీ ఇండియాపై ఆదాయపు పన్ను శాఖ సర్వే ఆపరేషన్ బుధవారం రెండో రోజూ కొనసాగింది. సంస్థ ఎలక్ట్రానిక్, పేపర్ ఆధారిత ఫైనాన్షియల్ డేటా కాపీలను క్లోన్‌లు తయారు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భారతదేశంలోని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టర్‌పై ఆరోపించిన పన్ను ఎగవేతపై దర్యాప్తులో భాగంగా పన్ను శాఖ మంగళవారం ఢిల్లీ ముంబై బీబీసీ కార్యాలయాలతో పాటు కనీసం రెండు లింక్డ్ ప్రాంగణాల్లో ఈ చర్యను ప్రారంభించింది. మంగళవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో క్లోన్‌లు అడుగు పెట్టారు. మంగళవారం రాత్రి ఇతర సిబ్బంది, జర్నలిస్టులను విడిచిపెట్టడానికి అనుమతించినప్పటికీ పన్ను అధికారులు ఆర్థిక, కొన్ని ఇతర విభాగాల్లోని బీబీసీ సిబ్బందితో మాట్లాడారు. ఆపరేషన్‌లో భాగంగా కొన్ని కంప్యూటర్ పెరిఫెరల్స్ మరియు మొబైల్ ఫోన్‌లను క్లోన్ చేసినట్లు అధికారులు తెలిపారు. బిబిసిని "విషపూరి తమైన రిపోర్టింగ్" అని అధికార బిజెపి ఆరోపించడం మరియు ఈ చర్య యొక్క సమయాన్ని ప్రతిపక్షం ప్రశ్నించడంతో తీవ్రమైన రాజకీయ చర్చకు దారితీసిన చర్య, బ్రాడ్‌కాస్టర్ "ఇండియా: ది మోడీ క్వశ్చన్" అనే రెండు భాగాల డాక్యుమెంట రీని ప్రసారం చేసిన వారాల తర్వాత వచ్చింది. , ప్రధాన మంత్రి మరియు 2002 గుజరాత్ అల్లర్ల గురించి. బీబీసీ అనుబంధ కంపెనీల అంతర్జాతీయ పన్నులు, బదిలీ ధరలకు సంబంధించిన అంశాలను పరిశోధించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

## కొత్త ఎలక్టోరల్ ట్రస్ట్‌కు ఆమోదం

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మూడు కొత్త ఎలక్టోరల్ ట్రస్ట్‌లకు ఆమోదం తెలిపింది. మరో 15 వాటికి అనుమతిని పునరుద్ధరించింది. ఆమోదించిన ఎలక్టోరల్ ట్రస్ట్‌ల నవీకరణ జాబితాను, అటువంటి 18 సంస్థల పేర్లతో విడుదల చేసింది.

## అదానీపై కాంగ్రెస్ పిటిషన్ 17న విచారణ

అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సమర్పించిన నివేదిక ఆధారంగా అదానీ గ్రూప్‌పై విచారణ జరపాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఫిబ్రవరి 17న జాబితా చేసింది. ఈ నివేదిక తర్వాత అదానీకి సంబంధించిన గ్రూప్ ఆఫ్ కంపెనీల మార్కెట్ విలువలో దాదాపు 100 బిలియన్ డాలర్లు నష్టపోయాయని మీడియా నివేదికలు తెలిపాయి.

## 3 రాష్ట్రాల్లో 60 చోట్ల ఎన్ఐఏ సోదాలు

NIA
National Investigation Agency

వీడియోల ద్వారా ఐసిస్ సానుభూతిపరులుగా అనుమానిస్తున్న వారిపై నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) కర్ణాటక, తమిళనాడు, కేరళలోని దాదాపు 60 ప్రాంతాల్లో బుధవారం సోదాలు నిర్వహిస్తోంది. గత ఏడాది అక్టోబర్ 23, నవంబర్ 19 తేదీల్లో తమిళనాడులోని కోయంబత్తూరు, కర్ణాటకలోని మంగళూరులో జరిగిన పేలుళ్లకు సంబంధించి సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. తమిళనాడులోని కొడుంగయ్యూర్, కేరళలోని మన్నాడి సహా మూడు రాష్ట్రాల్లోని దాదాపు ఐదు డజన్ల ప్రదేశాల్లో ఏకకాలంలో దాడులు చేసినట్లు సోర్సెస్ తెలిపాయి. గత ఏడాది అక్టోబర్ 23న తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా కొట్టై ఈశ్వరన్ ఆలయం ముందు పేలుడు పదార్థాలు నింపిన కారులో బాంబు పేలుడు ఘటనపై ఎన్ఐఏ గత ఏడాది అక్టోబర్ 27న దర్యాప్తు ప్రారంభించింది. గత ఏడాది అక్టోబర్ 23న తమిళనాడు పోలీసులు తొలుత ఫిర్యాదు నమోదు చేసిన కేసులో పదకొండు మంది నిందితులను యాంటీ టెర్రర్ ఏజెన్సీ అరెస్టు చేసింది.

## సీడబ్ల్యూసీ ఎన్నికలపై వచ్చే వారం భేటీ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి)కి ఎన్నికలు నిర్వహించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకోవడానికి పదవీ విరమణ చేసిన కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఫిబ్రవరి 24న ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో సమావేశం కానుందని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ రాజ్యాంగం ప్రకారం, వర్కింగ్ కమిటీలో కాంగ్రెస్ అధ్యక్షుడు, పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, 23 మంది ఇతర సభ్యులుంటారు. వీరిలో 12 మంది సభ్యులు ఏఐసీసీ ఎన్నుకుంటుంది. వర్కింగ్ కమిటీ సూచించిన నిబంధనల ప్రకారం మరియు మిగిలిన వారిని అధ్యక్షుడు నియమిస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

భారత సంతతీయుల కుమార్తెగా నేను గర్వపడుతున్నాను. తెలుపు, నలుపు లేదు. నీ పని తేడాలపై కాదు. సారూప్యతలపై చూపించమని మా అమ్మ ఎప్పుడూ చెబుతుంటుంది. మన ఆలోచనలను కొందరు జాత్యాహంకారంగా భావిస్తారు. - నిక్కీ హేలీ



# స్విస్ పార్లమెంట్ వద్ద గందరగోళం

బెర్న్: స్విట్జర్లాండ్ పార్లమెంట్, సంబంధిత కార్యాలయాల వద్ద మంగళవారం తీవ్ర గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. పార్లమంట్‌ను, ఇతర భవనాలను పేల్చివేసేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడని . ముందుగానే విషయం పసిగట్టి అతన్ని అదుపులోకి తీసుకుఆన్నామని పోలీసులు తెలిపారు. స్విస్ పార్లమెంట్ భవనం సమీపంలో పేలుడు పదార్థాలతో వ్యక్తిని అరెస్టు చేసిన స్విస్ పోలీసులు స్విస్ పార్లమెంట్ వెలుపల పేలుడు పదార్థాలతో ఉన్న వ్యక్తిని తరలించారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా స్విట్జర్లాండ్ పార్లమెంటు, సంబంధిత కార్యాలయాలను పోలీసులు ఖాళీ చేయించారు. బుల్లెట్ ప్రూఫ్ చొక్కా ధరించిన వ్యక్తిని పార్లమెంట్ ప్రవేశద్వారంలో దగ్గర అరెస్టు చేసి పేలుడు పదార్థాలను కలిగి ఉన్నట్లు గుర్తించినట్లు ఒక వార్తా సంస్థ ఏఎన్ఐకి తెలిపింది. ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఉద్యోగులు మంగళవారం మధ్యాహ్నం ఫెడరల్ ప్యాలెస్



దక్షిణ ద్వారం వద్ద అనుమానాస్పద వస్త్రధారణతో సంచరిస్తున్న ఒక వ్యక్తిని గుర్తిందారు. అతను బుల్లెట్ ప్రూఫ్ దొక్కా తుపాకీ హెూల్‌స్టర్‌తో పాటు ఇతర వస్తువులను ధరించి ఉన్నందున అతని దుస్తులను బట్టీ అతను అనుమానాస్పదంగా కనిపించాడు. బెర్న్ పోలీసులు ఆ తర్వాత ఒక ప్రకటన విడుదల చేశారు. విషయం తెలుసుకున్న భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని తాత్కాలికంగా అరెస్టు చేశారు. అతని శారీరక, వైద్య పరిస్థితులపై దర్యాప్తు జరుగుతోంది. ఆ ప్రకటనలో "ప్రస్తుత జ్ఞానం ప్రకారం, కారులో బుండెస్‌ప్లాట్జ్‌కు వెళ్లి అక్కడి నుంచి బుందేషాస్‌కు వెళ్లిన వ్యక్తిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

## పేలుడు పదార్థాలున్న వ్యక్తి అరెస్టు

అనంతరం వ్యక్తిగత తనిఖీల్లో పేలుడు పదార్థాలు ఉన్నట్లు ర్యాపిడ్ టెస్ట్‌లో తేలింది. ఆ వ్యక్తితో సంబంధం ఉన్న కారు పార్లమెంటు భవనానికి ఎదురుగా ఉన్న బుండెస్‌ప్లాట్జ్‌లో పార్క్ చేయబడింది. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారని ఏఎస్ఐ వార్తాసంస్థ తెలిపింది. ఆ సమయంలో తెలిసిన సమాచారం ప్రకారం, బుండెస్‌ప్లాట్జ్‌లోని కారులో పేలుడు పదార్థాలుండే అవకాశాన్ని తోసిపుచ్చలేమని భావించి వాహనాన్ని పరిశీలించడానికి కొంత సమయం పట్టింది. వెంటనే కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. బుండెస్ప్లాట్జ్, అనేక ఇతర వీధులు పూర్తిగా మూసివేశారు. చివరకు కారు వల్ల ఎలాంటి ప్రమాదం లేదని తేలడంతో రాత్రి 7 గంటల సమయంలో అన్ని చర్యలను ఎత్తివేశారు.

## 7 మిలియన్లకు పైగా పిల్లలపై ప్రభావం: ఐరాస



గత 14వ తేదీన టర్కీ సిరియాలను అతలాకుతలం చేసిన భూకంప ప్రభావం ఏడు మిలియన్లకు పైగా పిల్లలపై ఉందని ఐక్యరాజ్యసమితి యూనిసెఫ్ ప్రకటించింది. "టర్కీలో రెండు భూకంపాల వల్ల దెబ్బతిన్న 10 ప్రావిన్సుల్లో నివసిస్తున్న పిల్లల సంఖ్య 4.6 మిలియన్లు. సిరియాలో, 2.5 మిలియన్ల మంది పిల్లలు ప్రభావితమయ్యారు" అని ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ యునిసెఫ్ ప్రతినిధి జేమ్స్ ఎల్డర్ జెనీవాలో విలేకరులతో అన్నారు. ఈ భూకంప విలయానికి వేలాదిమంది పిల్లలు మృత్యువాత పడివుంటారని యూనిసెఫ్ ఆవేదన వ్యక్తంచేసింది. అల్లకల్లోలం చేసిన భూకంప శిథిలాల మధ్య ప్రజలు చలి ఆకలి బాధలతో అలమటిస్తున్నారని, పిల్లలు వీధులు, మసీదులు, మాల్స్, పాఠశాలలు, బస్‌స్టేషన్లు, అండర్ బ్రిడ్జిల కింద భయంభయంగా గడుపుతున్నారు.

## చైనాలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ పర్యటన



బీజింగ్: చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మంగళవారం ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీతో బీజింగ్‌లో సమావేశమయ్యారు. చైనా-ఇరాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తృతంగా చేసేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారు. ఐక్యరాజ్యసమితి, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) వంటి బహుపాక్షిక ప్లాట్‌ఫారాల్లో ఇరుపక్షాలు సమన్వయాన్ని పెంచుతాయని, ప్రాంతీయ, ప్రపంచ శాంతికి సానుకూల శక్తిని నింపాలని నిర్ణయించారు. 2021 ఆగస్టులో రైసీ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత చైనాను సందర్శించడం మొదటిసారి. రెండు దేశాల మధ్య 25 ఏళ్ల ఒప్పందం అమలును వేగవంతం చేస్తుందని చైనా నిపుణులు తెలిపారు. ఇద్దరు నేతల మధ్య జరిగిన ఈ సమావేశం భౌగోళిక రాజకీయ అనిశ్చితి ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య లోతైన పరస్పర విశ్వాసాన్ని నొక్కిచెబుతూ ద్వైపాక్షిక సహకారాన్ని ఉన్నత స్థాయికి మార్గనిర్దేశం చేస్తుందని వారు తెలిపారు.

## వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యంపై బైడెన్, మోదీ చర్చలు



వాషింగ్టన్ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ యుఎస్-ఇండియా వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్య ప్రాముఖ్యతపై చర్చించారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి, రెండుదేశాల భాగస్వామ్య ప్రాధాన్యతలపై సహకారాన్ని విస్తరించడానికి క్వాడ్ వంటి సమూహాల్లో కలిసి పనిచేయడం కొనసాగించడానికి కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. అమెరికా విమానాల తయారీ సంస్థ నుంచి 200కు పైగా విమానాలను కొనుగోలు చేసేందుకు బోయింగ్, ఎయిర్ ఇండియా మధ్య చారిత్రాత్మక ఒప్పందాన్ని ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ఇద్దరు నేతల మధ్య ఫోన్ కాల్ సంభాషణ జరిగింది.

# ఇరాన్‌లో ప్రముఖ ఖైదీల విడుదల

టెహ్రాన్: హిజాబ్ వ్యతిరేక నిరసన ఉద్యమాన్ని శాంతింపజేయడానికి ఇరాన్ ప్రముఖ ఖైదీలను విడుదల చేసింది. నిర్బంధించబడిన వారిలో చాలామంది ఇప్పటికీ కటకటాల వెనుక ఉన్నారని నమ్ముతారు మరియు బెయిల్‌పై ఉన్నవారు ఇప్పటికీ వారిపై కొనసాగుతున్న చట్టపరమైన కేసుల బెదిరింపును ఎదుర్కొంటున్నారు. మహ్సా అమిని మరణంతో నెలకొల్పిన నిరసనల కారణంగా ఇరాన్ చలించిపోయింది. ప్రభుత్వ విమర్శకులను శాంతింపజేసే ప్రయత్నంలో అనేక డజన్ల మంది ప్రసిద్ధ ఖైదీలను విడుదల చేసింది. 22 ఏళ్ల ఇరానియన్ కుర్దిష్ మహిళ అమిని నిర్బంధంలో సెప్టెంబరు మధ్యలో మరణించిన తర్వాత ర్యాలీలు గరిష్ట స్థాయికి చేరుకున్నప్పటి నుంచివ్యతిరేక ఆందోళనలు పెరిగాయి. ఫలితంగా అనేకమందిని ప్రభుత్వం నిర్బంధించిది. వందలాది మంది చనిపోయారుజ నలుగురిని ఉరితీశారు. ఆందోళనలు కొంతమేరకు శాంతించిన నేపథ్యలంఓ ఇరాన్ ఇటీవలి వారాల్లో ఉన్నత స్థాయి ఖైదీల సమూహాన్ని విడుదల చేసింది. ఫలితంగా దేశంలో హిజబ్ ఆందోళన చల్లబడుతుందని ప్రభుత్వం భావిస్తోందంటున్నారు. సంస్కరణవాద వార్తాపత్రిక ఎటెమాడ్ మొదటి పేజీలో కొత్తగా విడుదలైన 50 వ్యక్తుల చిత్రాలను ప్రచురించింది. వారిలో చిత్రనిర్మాత మొహమ్మద్ రసౌలోఫ్, ఫ్రెంచ్-ఇరానియన్ పరిశోధకురాలు ఫరీబా అడెలా, కార్యకర్తలు ఫర్హాద్ మెయిసామి, సబా కోర్డాఫ్‌షారీ మరియు మొహమ్మద్ హబీబీ, ఫోటోగ్రాఫర్ నౌషిన్ జాఫారి ఉన్నారు. ప్రముఖ దర్శకుడు జాఫర్ పనాహి కూడా రెండ్రోజుల క్రితమే విడుదలయ్యాడు.

## కోహినూర్‌కు క్వీన్ దూరం

లండన్: వచ్చే మేనెలలో వెస్ట్‌మినిస్టర్ అబ్బేలో జరిగే పట్టాభిషేకం కోసం కింగ్ చార్లెస్ భార్య క్వీన్ కన్సార్ట్ కెమిల్లా వివాదాస్పద కోహినూర్ వజ్రాన్ని ధరించడం లేదని బకింగ్‌హామ్ ప్యాలెస్ ప్రకటించింది. క్వీన్ మేరీ క్రౌన్‌ను మే 6న జరిగే ఈవెంట్ కోసం సవరించడానికి లండన్ టవర్ సేకరణ నుంచి బయటకు తీశారు. దివంగత క్వీన్ ఎలిజబెత్ -II గౌరవార్థం రత్నాలతో అలంకరించారు. కెమిల్లా ఎటువంటి కిరీటం ధరిస్తారో అనేది ఊహాగానాలతో నిండిపోతోంది. కొన్ని నివేదికలు ఆమె చార్లెస్ అమ్మమ్మ, క్వీన్ మదర్ ధరించిన కోహినూర్‌ను కలిగి ఉన్న కిరీటాన్ని ధరించాలనుకుంటున్నట్లు గతంలో సూచించాయి. 400 మిలియన్ డాలర్ల విలువ గల కోహినూర్ వజ్రంతో ఉండే కిరీటం కలిసిరాదనే భావన వల్ల ఈ నిర్ణయానికి కారణంగా చెబుతున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# యువత

చదివేటప్పుడు పుస్తకానికి కంటికి మధ్య కనీసం 25 సెంటీమీటర్ల దూరం పాటించండి. దీని ద్వారా కంటిపై బరువు తగ్గుతుంది. మీరు గంటల తరబడి చదివేటప్పుడు పదినిమిషాలకొకసారి విరామం తీసుకోండి.



న్యూ ట్రెండ్

## ఆహా అనిపిస్తున్న కాఫ్తాన్ డిజైన్స్



మహిళల అందాన్ని రెట్టింపు చేస్తోందీ కాఫ్తాన్. పట్టు, కాటన్‌లలో బాందినీ డిజైన్, ఎంబ్రాయిడరీ పనితనంతో ప్రత్యేకతను తెచ్చిపెడుతోంది. ధోతీ, కుర్తీ డెనిమ్‌వంటి వస్త్రధారణలన్నింటితోనూ జత కడుతోంది. సంప్రదాయ వస్త్రశ్రేణితో పోటీ పడుతూ ఆయా సందర్భాలకు తగ్గట్లు.. ఆహా అనిపిస్తున్న ఈ ఆహార్యం మీ మనసునూ మెప్పించొచ్చు. ఓ లుక్ వేసేయండి.

## కాలర్ షర్ట్‌పై సంప్రదాయ హారం

అందంగా కనిపించాలనీ, అందరి లోనూ తమదైన శైలిలో మెరిసిపోవాలనీ యువతరం ఉవ్విళ్లూరుతూ ఉంటుంది. అంతేనా, ఎప్పటికప్పుడు మారే ఫ్యాషన్ ధోరణుల్ని అందిపుచ్చుకోవడానికి పోటీపడుతుంటుంది. అలా తాజాగా అమ్మాయిల మనసు దోచేసిందో ట్రెండ్. అదే కాలర్ షర్ట్‌పై సంప్రదాయ హారం. స్కర్ట్‌లూ, పలాజోలూ, ప్యాంట్‌లకు జతగా ఓ కాలర్‌నెక్ షర్ట్, దానిపైకి వివిధ డిజైన్లతో రూపొందించిన పొడవాటి గొలుసులు వేసుకుని సందర్భానికి తగ్గట్లు తళుక్కుమంటున్నారు.



# చదువు

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తారాపూర్ మహారాష్ట్ర సైట్‌లో 193 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.



## నీట్‌గా సన్నద్ధమైతే మేటి స్కోరు

నీట్ 2023కి సుమారు 4 నెలల వ్యవధి ఉన్నట్లు అనిపించినా.. తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఒకనెల రోజులు ఇంటర్ బోర్డు థియరీ, ప్రాక్టికల్స్ పరీక్షల కోసం వినియోగించుకోవాలి. కాబట్టి మిగిలిన 3 నెలల వ్యవధిని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. ప్రతిరోజూ ప్రతి సబ్జెక్టుకూ తగినంత సమయాన్ని కేటాయిస్తూ 11, 12 తరగతుల ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను అధ్యయనం చేయాలి. సబ్జెక్టుల్లోని సందేహాలను ఎప్పటికప్పుడు అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకుని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి. తేలికపాటి అధ్యాయాలను చాలాసార్లు చదవడం కంటే కష్టతరమైన అధ్యాయాలకు తగిన సమయాన్ని కేటాయించాలి. పాఠ్యాంశాలను చదువుతున్నప్పుడే సమాంతరంగా షార్ట్ స్టడీనోట్సులో కీలకాంశాలను, గ్రాఫ్‌లు, ఫార్ములాలను పొందుపరచుకుని పునశ్చరణకు ఉపయోగించుకోవాలి. నమూనా ప్రశ్నపత్రాలతోపాటు గత సంవత్సరాల ప్రశ్నపత్రాలనూ సాధన చేయాలి. వీలైనన్ని మాక్ టెస్టులు (కనీసం 20కి పైగా గ్రాండ్ టెస్టులు) సాధన చేయడం ఉపయోగకరం. మాక్ టెస్టుల్లో ప్రతి సబ్జెక్టుకూ సమయ విభజనను సరైన పద్ధతిలో పాటించాలి. మాక్ టెస్టులు సాధన చేసేటప్పుడు ఓఎంఆర్ షీట్‌లో ఏ సబ్జెక్టుకు ఆ సబ్జెక్టుగా సమాధానాల్ని గుర్తించే అలవాటు చేసుకోవాలి.

ఉద్యోగ సమాచారం

## బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

బ్యాంక్ ఆఫ్ ఇండియా.. ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. క్రెడిట్ ఆఫీసర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఐటీ ఆఫీసర్ పోస్టులకు బీఈ, బీటెక్/ పీజీ (కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్). 01.02.2023 నాటికి 20 నుంచి 29 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు. ఆన్‌లైన్ రాతపరీక్ష, బృంద చర్చలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక. దరఖాస్తు రుసుము: రూ.850 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.175). ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25.02.2023.
వెబ్‌సైట్:https://bankofindia.co.in/

# చిత్రం





తమిళనాడులోని దిండిక్కల్ జిల్లాలోని పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నటి సమంత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండ కింది నుంచి పై వరకు మెట్టుమెట్టుకు హారతి వెలిగిస్తూ వెళ్లింది. అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకోవాలని పూజలు చేసినట్టు తెలుస్తోంది.





17

ధనుష్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన సార్ సినిమా ఫిబ్రవరి 17న రిలీజ్ కానుంది.



## అనారోగ్యంతో బాధపడుతున్న రేణూ

గత కొద్ది కాలంగా తాను హృదయ సంబంధ వ్యాధితో బాధపడుతున్నానని నటి రేణు దేశాయ్ తెలిపింది. హృద్రోగంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు చికిత్స తీసుకుంటున్నట్లు తాజా సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ఆమె వెల్లడించింది. ప్రస్తుతం రేణు దేశాయ్ రవితేజ హీరోగా నటిస్తున్న 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రంలో సామాజిక ఉద్యమకారిణి హేమలతా లవణం పాత్రలో నటిస్తున్నది. రేణు దేశాయ్ స్పందిస్తూ కొన్నేండ్లుగా నేను హృదయానికి సంబంధించిన వ్యాధితో పాటు ఇతర కొన్ని రుగ్మతలతో బాధపడుతున్నా. నాలాగే అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి మానసిక ట్యస్థైర్యాన్ని ఇచ్చేందుకే నేనీ పోస్ట్ చేస్తున్నా. జీవితంలో ఏం జరిగినా అధైర్యపడకండి. ఈ విశ్వం మీ కోసం ఓ మంచి ప్రణాళికతో ఉంటుందని నమ్మండి. నా వ్యాధికి చికిత్స తీసుకుంటున్నా. త్వరలోనే ఆరోగ్యంగా మారి షూటింగ్‌లకు హాజరవుతాను' అని పేర్కొంది.



## బాలకృష్ణ దాతృత్వం.. అసిస్టెంట్ డైరెక్టర్‌కు సాయం

ప్రముఖ హీరో, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. ఇప్పటికే ఎంతోమందికి చేయూతనందించిన ఆయన ఇటీవల టాలీవుడ్‌కు చెందిన ఓ అసిస్టెంట్ డైరెక్టర్‌కు సాయం చేశారు. దర్శకుడు బోయపాటి శ్రీను దగ్గర అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నట్టు తెలిసింది. చికిత్సకు రూ.40 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. దాంతో, ఆ అసిస్టెంట్ డైరెక్టర్ కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం కోసం ఎదురుచూశారు. విషయం తెలుసుకుని చలించిపోయిన బాలకృష్ణ అతనికి హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందించారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.



## మళ్లీ పెళ్లి చేసుకున్న హార్ధిక్ పాండ్యా- నటాషా

టీమిండియా టీ20 కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఈరోజు తన భార్య నటాషా స్టాంకోవిక్‌ను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. వాలెంటైన్స్ డే అయిన ఫిబ్రవరి 14న ఉదయ్‌పూర్‌లో వైభవంగా వీళ్ల వివాహం జరిగింది. మూడేళ్ల క్రితమే పాండ్యా నటాషా వివాహం చేసుకున్నారు. పాండ్యా- నటాషా.. తమ పెళ్లి ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేశారు. 'ప్రేమకు చిరునామా అయిన ఈ ఐలాండ్‌లో వాలెంటైన్స్ డే నాడు మేము పెళ్లి చేసుకున్నాం. మూడేళ్ల క్రితం అనుకున్న మాటను నిజం చేసుకున్నాం' అని క్యాప్షన్ రాశాడు.

### నేటి మ్యాచ్‌లు

అస్ట్రేలియా ఉమెన్ x శ్రీలంక ఉమెన్
(సా.6.30 నుంచి)

## రోహిత్‌కు ఫేవర్ కాదు.. కానీ విరాట్‌కు వ్యతిరేకం

### ఇండియన్ క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ చేతన్ శర్మ సంచలన వ్యాఖ్యలు



బీసీసీఐ చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జీ మీడియా నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో ఆయన షాకింగ్ విషయాలను తెలిపారు. భారత జట్టుతో పాటు క్రికెటర్లపై ఆయన పలు కామెంట్లు చేశారు. డిసెంబర్ 2021లో విరాట్‌ను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించిన విషయం తెలిసిందే. నిజానికి ఆ సమయంలో రోహిత్‌ను కెప్టెన్‌గా చేయాలని బీసీసీఐకి ఆలోచన లేదని, కానీ విరాట్‌ను తప్పించాలన్న ఆలోచన ఉందని. దానిలో భాగంగానే రోహిత్‌ను ప్రమోట్ చేసినట్లు చేతన్ శర్మ తెలిపారు. రోహిత్‌కు బీసీసీఐ ఫేవర్‌గా లేకున్నా విరాట్‌ను పక్కనపెట్టాల్సి వచ్చిందన్నారు. విరాట్ తనకు తాను గొప్పగా భావించేవాడని, ఆట కన్నా తానే ఎక్కువ అన్న ఫీలింగ్‌లో ఉండేవాడని. ఆ సమయంలో విరాట్ ప్రవర్తన పట్ల బోర్డులో సరైన అభిప్రాయం లేదని చేతన్ శర్మ తెలిపారు. టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విరాట్‌ను తన నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరామని. కానీ సౌతాఫ్రికా టూర్‌కు ముందు అతను మీడియాతో మాట్లాడాడని, సెలక్షన్ కమిటీలో జరిగిన చర్చను విరాట్ మీడియా ముందు బయటపెట్టాడని, అప్పటి బీసీసీఐ అధ్యక్షుడికి వ్యతిరేకంగా విరాట్ వ్యవహరించినట్లు చేతన్ శర్మ ఆరోపించారు. ఫిట్‌నెస్ పరీక్ష పాసయ్యేందుకు క్రికెటర్లు డ్రగ్ ఇంజెక్షన్లు తీసుకుంటారని చేతన్ శర్మ ఆరోపించారు. 80 శాతం మాత్రమే ఫిట్ ఉన్నా జట్టుకు ఆడాలన్న ఉద్దేశంతో ఆటగాళ్లు ఇంజెక్షన్లు తీసుకుంటారని తెలిపారు.

చైతన్యరథం

# చిత్తశుద్ధి వుంటేనే ప్రపంచాన్ని జయించవచ్చు

### ఎన్టీఆర్ ట్రస్ట్ ఆవిర్భావ వేడుకల్లో నారా భువనేశ్వరి





ఈ ప్రపంచాన్ని మీరు చిత్తశుద్ధితో సొంతం చేసుకోండి. ఈ ప్రపంచం మిమ్ములను అంతే చిత్తశుద్ధితో సొంతం చేసుకుంటుంది అని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వెబ్సైట్ ను భువనేశ్వరి ప్రారంభించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఎన్టీఆర్ కాలేజీ విద్యార్థినులకు మేమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి ప్రసంగిస్తూ మనిషి తాను ఎంత సంపాదించినా తన తో తీసుకువెళ్లలేరన్నారు. కనుక తన సంపాదనలో ఎంతో కొంత సొమ్మును సమాజ సేవ కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. కేవలం మనం చూపించే ప్రేమ, మంచి పని మాత్రమే మరణాన్ని అధిగమించగలవు అని ఆమె పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను భువనేశ్వరి అభినందించారు. ట్రస్ట్ సి ఈ ఓ కే రాజేంద్రకుమార్ మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా సమాజ సేవలో ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సి ఓ ఓ ఏ గోపి, ఎన్టీఆర్ విద్యాసంస్థల డీన్ డాక్టర్ ఏం వి రామారావు, డైరెక్టర్ ఎస్ ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ చైతన్యమూర్తి సంత్ సేవాలాల్ మహరాజ్



బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకోచ్చిన విప్లవ చైతన్యమూర్తి సంత్ సేవాలాల్ మహరాజ్ అని మహబూబాబాద్? టిడిపి పార్లమెంట్ నాయకులు కొండపల్లి రామచందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా రామచందర్ రావు గిరిజన బిడ్డలకు జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాలను చైతన్య పరుస్తూ తండాల అభివృద్ధికి ఒక ప్రణాళిక చేసుకొని ,తమ సమస్యలను తామే పరిష్కరించుకొని, హక్కుల కోసం ఒక సైనుకుడి వలే పోరాడి జాతి సంరక్షణకు పాటుపడాలని పిలుపు నిచ్చాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య చాంప్లా, మంగ్యా, బాబురావు, రమేశ్, బావ్‌సింగ్, సోన, బోడ చక్రి, వినోద, శ్రీను, సురేశ్ తండావాసులుల పాల్గొన్నారు.

## సమాజాన్ని జాగృతం చేసిన సంత్ సేవా లాల్

### ఎన్టీఆర్ భవన్లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ భవన్లో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ బుధవారం ఘనంగా నిర్వహించింది. సంత్ సేవాలాల్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అజ్మీరా రాజునాయక్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి గా పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో జన్మించిన సంత్ సేవాలాల్ తన ప్రవచనాలు, ప్రబోధాల ద్వారా సమాజాన్ని మేలుకొల్పారని అన్నారు. బంజార, గిరిజనుల అభ్యున్నతికోసం ఆయన కృషి చేశారన్నారు. బంజారా, గిరిజనులు ప్రకృతి ప్రేమికులు అని అన్నారు. స్వచ్ఛంగా ఉంటారని, నమ్మిన సిద్ధాంతాన్ని ఆచరిస్తారని అన్నారు. ఎన్టీఆర్ గతంలో ఒక జీవో ద్వారా గిరిజనుల రిజర్వేషన్లను పెంచారని అన్నారు. గిరిజనుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచాలని అన్నారు. గిరిజనులు సబ్ ప్లాన్ ను వారి ఆర్థిక పరిపుష్టి కలిగే విధంగా ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పుడే సంత్ సేవాలాల్ కు నిజమైన నివాళి అర్పించిన వారమౌతామని, అన్నారు. ఎన్టీఆర్ గురుకులాలను ప్రారంభిస్తే, చంద్రబాబు వాటిని ఉమ్మడి రాష్ట్రమంతా విస్తరింపజేశారని అన్నారు. గిరిజనుల రిజర్వేషన్లను పెంచాలని తీర్మానాలు చేయడమేకాక, దానికి చట్టబద్దత తీసుకురావాల్సిన బాధ్యత కూడా పాలకులపై ఉంటుందని అన్నారు. బంజార, గిరిజనుల అభ్యున్నతికి పునరంకితమవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, మాజీ ఎమ్మెల్యే, కాట్రగడ్డ ప్రసూన, ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్, అజ్మీరా రాజునాయక్, పార్టీ నాయకులు అట్లూరి సుబ్బారావు, షేక్ ఆరిఫ్, సంజయ్, సుభాష్ యాదవ్, గోపాల్ రెడ్డి, కుందారపు కృష్ణాచారి, పోలంపల్లి అశోక్, కె. గోపి, షకీలా రెడ్డి, కొర్రా దేవి, కసిరెడ్డి శేఖర్ రెడ్డి, ఆశాబిందు, లీలావతి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటింటికీ తెలుగుదేశం'కు సర్వం సన్నద్ధంకండి

### పార్టీ శ్రేణులకు కాసాని పిలుపు



త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నాయకులను తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన మెటీరియల్ కిట్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పార్టీ శ్రేణులకు పంపిణీ చేయనున్నటు తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భవన్ లో పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులతో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహణపై సమీక్షించారు.

ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంత పేద ప్రజానీకానికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే నిజమైన స్వాతంత్ర్యం లభించిందన్నారు. బీసీ, ఎస్సి, ఎస్టీలకు రాజకీయ, సామాజిక న్యాయంతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో టిడిపి భాగస్వామ్యం కల్పించిందన్నారు. దేశంలోనే తొలిసారి వినూత్న పథకాలతో పేద,బడుగు వర్గాల సంక్షేమం కోసం ఎన్టీఆర్ కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి ఐటీ రంగంలో హైదరాబాద్ ను అగ్రగామిగా నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి, సామరస్య పాలన కోసం తెలంగాణలో మరలా టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని జ్ఞానేశ్వర్ చెప్పారు. తెలుగుదేశం పార్టీ గెలిస్తే తెలంగాణలో తిరిగి బీసీలకు, పేద వర్గాలకు సామాజిక న్యాయం, రాజ్యాధికారం దక్కడం ఖాయమన్నారు. ఈ లక్ష్యంతోనే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని చేపడుతున్నామని. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొనెలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి జెండాను ఎగురవేసి ప్రతి ఇంటికి వెళ్లి ఆడబిడ్డలకు బొట్టు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నివేదించాలన్నారు.

ఇదే క్రమంలో వార్డు, గ్రామ, మండల కమిటీలను నియామకం చేసుకొని పార్టీని అభిమానించే వారి ద్వారా సభ్యత్వాలు నమోదు చేయించాలని సూచించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం చేయడం ద్వారా పార్టీని ప్రజలు తప్పనిసరిగా ఆదరిస్తారని పేర్కొన్నారు. త్వరలో షెడ్యూల్ ఖరారు చేసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం షెడ్యూల్ ను ఖరారు చేసి మండల, డివిజన్ పార్టీ పరిశీలకులకు, కో-ఆర్డినేటర్లకు శిక్షణా కార్యక్రమాలను ఇస్తామని చెప్పారు. పార్టీ అధి నేత చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, అన్ని స్థాయిల నాయకులు, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు అట్లూరి సుబ్బారావు, రాష్ట్ర టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, సామా భూపాల్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు సుబాష్ యాదవ్, కృష్ణమాచారి, యాద గౌడ్, దుర్గా ప్రసాద్, గోపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, సంజయ్, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, విజి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com